@vaartanews @mvnewstv www.mivaartanews.com
TGBIL/25/A0512
మన వార్త
AP EDITION
ప్రతి అక్షరం... ప్రజల కోసం
విజయవాడ
మంగళవారం 25 ఆగస్టు 2026
సంపుటి : 2
సంచిక : 260
పేజీలు : 8 వెల : 5/-




తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న మీ వార్తన్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను
ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్‌లు, నియోజకవర్గాల వారీగా ఆర్‌సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేకరులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం ఉంటుంది

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL

# భవిష్యత్తులో పాప్‌కార్న్ అంటే గుర్తొచ్చేది ముసునూరే



- నూతన పాప్‌కార్న్ సీడ్‌ను ఆవిష్కరించిన ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, సీఎం చంద్రబాబు
- కాత్రేనిపాడులో గోర్మే పాప్ కార్న్‌కా సంస్థ ఆధ్వర్యంలో మట్నక్కజొన్న సీడ్ ఆవిష్కరణ
- గత 11 ఏళ్లలో పాప్‌కార్న్ మొక్కజొన్న ఉత్పత్తి వాటా 65 శాతానికి పెరగడం విశేషం
- ప్రపంచంలోని అన్ని దేశాలకు ఇక్కడి పాప్‌కార్న్‌ను ఎగుమతి చేసే బాధ్యతను తీసుకోవాలి
- “మన ఉత్పత్తులు ప్రపంచానికి ఎగుమతి చేసే రోజు దగ్గర్లోనే ఉంది
- అంతర్జాతీయ మార్కెట్‌కు తీసుకెళ్లే వస్తువు విలువ చాలా రెట్లు పెరుగుతుంది.

**అమరావతి**

భవిష్యత్తులో పాప్‌కార్న్ అంటే ముసునూరు గుర్తొస్తుందని సీఎం చంద్రబాబు అన్నారు. ఏలూరు జిల్లా కాత్రేనిపాడులో ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌తో కలసి నూతన పాప్‌కార్న్ సీడ్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ మన ఉత్పత్తులను అంతర్జాతీయ మార్కెట్‌కు ఎగుమతి చేసే రోజు దగ్గర్లోనే ఉందని ముఖ్యమంత్రి అన్నారు. ప్రపంచ మార్కెట్‌లోకి తీసుకెళ్లే ఉత్పత్తికి ఎన్నో రెట్లు విలువ పెరుగుతుందని పేర్కొన్నారు. అందుకే ఫుడ్ ప్రాసెసింగ్‌కు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని, స్వదేశీ విధానాలతో స్వయం సమృద్ధి సాధించాలని పిలుపునిచ్చారు. గత 11 ఏళ్లలో పాప్‌కార్న్ మొక్కజొన్న ఉత్పత్తి వాటా 65 శాతానికి పెరగడం విశేషమన్నారు. ప్రపంచంలోని అన్ని దేశాలకు ఇక్కడి పాప్‌కార్న్‌ను ఎగుమతి చేసే బాధ్యతను తీసుకోవాలని సూచించారు. రవాణా సౌకర్యాలపై రైల్వే మంత్రితో మాట్లాడతానని ఉపరాష్ట్రపతి హామీ ఇచ్చారని తెలిపారు. ముసునూరు పాప్‌కార్న్‌తో పాటు అరకు కాఫీని దేశవ్యాప్తంగా అన్ని రైల్వే స్టేషన్లలో విక్రయించేలా చర్యలు తీసుకోవాలని అభిప్రాయపడ్డారు. ప్రతి పనిని ప్రణాళికాబద్ధంగా చేపట్టడం వల్లే తక్కువ కాలంలో ఈ విజయం సాధ్యమైందని సీఎం చెప్పారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 17,500 మంది రైతులు 40 వేల ఎకరాల్లో పాప్‌కార్న్ మొక్కజొన్న సాగు చేస్తున్నారని వివరించారు. కేవలం 11 ఏళ్లలో 8 రాష్ట్రాలకు విస్తరించడం చిన్న - మిగతా3లో



## జంతర్ మంతర్ ప్రొటెస్ట్

- మహిళా నిరసనకారుల ఫిర్యాదులకే మొదటి ప్రాధాన్యత: సుప్రీంకోర్టు
- జంతర్ మంతర్ నిరసనలు
- మహిళల ఫిర్యాదులకే మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని విచారణ కమిటీకి సీజేఐ ఆదేశం



## భారత వారసత్వాన్ని ఎందుకు నాశనం చేయాలనుకుంటున్నారు?

- రాహుల్‌పై సీఎం యోగి ఫైర్
- రాహుల్ గాంధీపై యోగి ఆదిత్యనాథ్ ఘాటు విమర్శలు
- మనుస్మృతిపై రాహుల్ చేసిన వ్యాఖ్యలను ప్రస్తావించిన యూపీ సీఎం
- రాజ్యాంగబద్ధ పదవిలో ఉండి భారత సంప్రదాయాలను అవమానిస్తున్నారని ఆరోపణ

## కెనడా దిగుమతులపై 50 శాతం సుంకాలు

- ట్రంప్ సంచలన నిర్ణయం
- వచ్చే ఏడాది జనవరి 1 నుంచి కొత్త టారిఫ్‌లు అమలు
- కెనడా వల్లే తమకు వాణిజ్య లోటు వస్తోందన్న ట్రంప్
- అమెరికా నిర్ణయంపై ప్రతీకార చర్యలకు కెనడా సిద్ధం



## సంతాప ప్రకటన / మరణవార్త



మా తల్లి గారైన శ్రీమతి ఉల్లింగ నాగమ్మ గారు
11:06:2019 న అనారోగ్యం కారణంగా
మరణించినట్లు తెలియజేయడమైనది


**వివరాలు**

క్రీ.శే. ఉల్లింగ నాగమ్మ
W/o సుబ్బారాయుడు
మరణం : 11:06:2019
నల్లావారిపేట
సి.హెచ్. గున్నేపల్లి
ముమ్మిడివరం మండలం
డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా
ఆంధ్రప్రదేశ్

**ఇట్లు**

కుమారుడు
ఉల్లింగ శ్రీనివాసరావు
9849518714

# స్థానిక పోరుకు రంగం సిద్ధం



- స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ పేరుతో దుష్ప్రచారం
- ఇలాంటివి నమ్మొద్దు: ఎస్ఈసీ పునేఠా
- అధికారిక ప్రభుత్వ గుర్తులను సైతం దుర్వినియోగం చేస్తూ కొందరు ఉద్దేశపూర్వకంగా తప్పుదారి పట్టిస్తున్నారు
- ఆ వార్తలను ప్రజలు ఏమాత్రం నమ్మవద్దు
- ప్రకటనలో తెలిపిన రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనీల్‌చంద్రపునేఠా

**అమరావతి**

రాష్ట్రంలో జరగనున్న గ్రామీణ, పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న షెడ్యూల్ పూర్తిగా నకిలీదని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనీల్‌చంద్రపునేఠా స్పష్టం చేశారు. అధికారిక ప్రభుత్వ గుర్తులను సైతం దుర్వినియోగం చేస్తూ కొందరు ఉద్దేశపూర్వకంగా తప్పుదారి పట్టిస్తున్నారని, ఆ వార్తలను ప్రజలు ఏమాత్రం నమ్మవద్దని ఆయన ఓ ప్రకటనలో తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్న ఎన్నికల తేదీలు, షెడ్యూల్ నిజమేనా అంటూ వివరణ కోరుతూ కమిషన్ కార్యాలయానికి పెద్ద ఎత్తున ఫోన్ కాల్స్ వస్తున్నాయని అనీల్‌చంద్రపునేఠా గుర్తు చేశారు. ప్రచారంలో ఉన్న ఈ సమాచారం పూర్తిగా అవాస్తవమని, ఎలాంటి ధ్రువీకరణ లేని ఇటువంటి వార్తలను ఇతరులకు ఫార్వార్డ్ చేయొద్దని విజ్ఞప్తి చేశారు. ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమాచారాన్ని సృష్టించి, ప్రజలను గందరగోళానికి గురి చేసే వారిపై సైబర్ నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్థానిక ఎన్నికలకు సంబంధించిన ఏ విధమైన అధికారిక - మిగతా3లో

## ఎల్‌నినో దృష్ట్యా కృష్ణా జలాలను తాగునీటికే వాడుకోవాలి

- సూత్రప్రాయంగా నిర్ణయించిన కేఆర్ఎంబీ
- హైదరాబాద్‌లో ముగిసిన కేఆర్ఎంబీ త్రిసభ్య కమిటీ సమావేశం
- ఈ ఏడాది నీటి పంపకాలపై ఎలాంటి నిర్ణయం తీసుకోని కమిటీ
- మళ్లీ సెప్టెంబర్ 4న భేటీ కావాలని కేఆర్ఎంబీ త్రిసభ్య కమిటీ నిర్ణయం
- కేఆర్ఎంబీ త్రిసభ్య కమిటీ సమావేశం నిర్ణయాలు



# భారత వారసత్వాన్ని ఎందుకు నాశనం చేయాలనుకుంటున్నారు?

కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. పార్లమెంట్‌లో కీలక రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న రాహుల్, ప్రజాస్వామ్య వ్యవస్థతో పాటు భారత సంప్రదాయాలు, సంస్కృతి, వారసత్వాన్ని పదేపదే కించపరుస్తున్నారని ఆరోపించారు. మనుస్మృతిపై రాహుల్ ఇటీవల మహారాష్ట్రలో చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ, మనువు గురించి తెలుసుకోవాలంటే ప్రాచీన భారతీయ గ్రంథాలను చదవాలని సూచించారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని రాయ్‌బరేలీలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ, ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు.

'ఇటీవల మహారాష్ట్రలో రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను గురించి చెబుతున్నా. మహిళలు మనుస్మృతి సంకెళ్ల నుంచి బయటపడాలని రాహుల్ పిలుపునిచ్చారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా రాహుల్‌కు రాజ్యాంగబద్ధమైన బాధ్యతలు ఉన్నాయి. కేవలం రాహుల్ గాంధీగా ఆయనపై దేశ ప్రజలకు పెద్దగా అంచనాలు లేవు. అయితే ప్రతిపక్ష నేత హోదాలో మాత్రం ప్రజాస్వామ్యం పట్ల బాధ్యతగా వ్యవహరించాల్సి ఉంటుంది. మీరు భారత రాజ్యాంగాన్ని పరిరక్షిస్తామని ప్రమాణం చేశారు. కానీ భారత సంప్రదాయాలు, వారసత్వాన్ని అవమానించడం మీ జన్మహక్కుగా భావిస్తున్నట్లుగా కనిపిస్తోంది. మనుస్మృతిపై వ్యాఖ్యలు చేసే ముందు ప్రాచీన భారతీయ సాహిత్యాన్ని అధ్యయనం చేయాలి. మనువు గురించి తెలుసుకోవాలంటే అథర్వవేదం, శతపథ బ్రాహ్మణం, మత్స్య పురాణం వంటి గ్రంథాలను చదవాలి. మనువు, భారతీయ సంప్రదాయాలపై పూర్తి అవగాహన లేకుండా వ్యాఖ్యలు చేయడం సరికాదు.



**ఎమర్జెన్సీపై వ్యాఖ్యలు**

రాహుల్ గాంధీ ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటాన్ని కూడా సీఎం యోగి తప్పుపట్టారు. 1975లో కాంగ్రెస్ ప్రభుత్వం విధించిన ఎమర్జెన్సీని ప్రస్తావిస్తూ, ఆ పార్టీ చరిత్రను గుర్తు చేశారు. దేశ ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయాల్సిన బాధ్యత కలిగిన ప్రతిపక్ష నేత వ్యవహరిస్తున్న తీరు అందుకు భిన్నంగా ఉందని విమర్శించారు. ఇతర రాష్ట్రాలకు వెళ్లినప్పుడు యూపీని, విదేశాలకు వెళ్తే భారత్‌ను కించపరిచేలా మాట్లాడుతున్నారని ఆరోపించారు. ఉగ్రవాదంపై రాహుల్ చేసిన వ్యాఖ్యలు పరోక్షంగా దేశ వ్యతిరేక శక్తులకు ప్రోత్సాహం ఇచ్చేలా ఉన్నాయని విమర్శించారు. అయోధ్యలో శ్రీరాముడి ఉనికినే కాంగ్రెస్ ప్రశ్నించిందని ఆరోపిస్తూ, ఆ పార్టీ వైఖరిని తప్పుపట్టారు.

**జంతర్ మంతర్ ఘటనపైనా ప్రస్తావన**

ప్రధాని నరేంద్ర మోదీపై జంతర్ మంతర్ వద్ద ఓ యువతి అభ్యంతరకర వ్యాఖ్యలు చేసినట్లు ప్రచారమైన వివాదాన్ని కూడా సీఎం యోగి ప్రస్తావించారు. అయితే ఆ యువతి, ఆమె తల్లి తమ వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని క్షమాపణలు చెప్పారని తెలిపారు. 'రాజకీయ విమర్శలకు కూడా కొన్ని హద్దులు ఉండాలి. అర్బన్ నక్సల్స్ చేతిలో దేశ యువత భవిష్యత్తును ఎందుకు నాశనం చేయాలనుకుంటున్నారు? భారత వారసత్వాన్ని ఎందుకు ధ్వంసం చేయాలనుకుంటున్నారు? దేశ భవిష్యత్తును ఎందుకు ప్రమాదంలోకి నెట్టాలనుకుంటున్నారు? ప్రతిపక్ష నేతగా రాహుల్ పార్లమెంట్‌లో నిర్మాణాత్మక పాత్ర పోషించాలని దేశం ఆశించింది. కానీ ఆ అవకాశాన్ని ఆయన వృథా చేసుకున్నారు. అమేఠీ, రాయ్?బరేలీ ప్రాంతాల ప్రజలు గాంధీ కుటుంబానికి మద్దతు ఇస్తున్నాయి. అయినప్పటికీ ఆ కుటుంబ రాజకీయాల కారణంగా ఆ ప్రాంతం గుర్తింపు సంక్షోభం ఎదుర్కొంటోంది' అని యోగి ఆరోపించారు.

ఇటీవల ఛత్రోం కీ గూంజ్ కార్యక్రమంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ, సాంప్రదాయ సమాజంలో మహిళలను కేవలం కూతురు, భార్య లేదా తల్లి అనే మూడు బాక్సులకే పరిమితం చేసే ధోరణి ఉందని విమర్శించారు. ఆ పాత్రల్లో తప్పు లేనప్పటికీ, మహిళల గుర్తింపు కేవలం వాటికే పరిమితం కాకూడదని స్పష్టం చేశారు. . మహిళలు తమ గుర్తింపును తామే చాటుకోవాలని, ఎవరికీ తలవంచకుండా హక్కుల కోసం గళం విప్పాలని పిలుపునిచ్చారు. పితృస్వామ్య భావజాలాన్ని ధైర్యంగా ఎదుర్కొని తమకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకోవాలన్నారు.

# డిజిటల్ అరెస్ట్ పేరుతో రూ.63 లక్షల టోకరా

## 17 రాష్ట్రాల్లో సైబర్ వేట- 12 మంది అరెస్ట్

డిజిటల్ అరెస్ట్ పేరుతో ప్రజలను భయపెట్టి లక్షల రూపాయలు దోచుకుంటున్న అంతరాష్ట్ర సైబర్? ముఠా గుట్టును మధ్యప్రదేశ్? పోలీసులు రట్టు చేశారు. దర్యాప్తులో భాగంగా దేశవ్యాప్తంగా 17 రాష్ట్రాల్లోని 33 జిల్లాల్లో పోలీసులు ఏకకాలంలో దాడులు నిర్వహించారు. సుదీర్ఘంగా సాగిన ఆపరేషన్?లో 12 మంది సైబర్? నేరగాళ్లను అరెస్ట్ చేశారు. దేవాస్?కు చెందిన ఓ ఓ రిటైర్డ్ ఉద్యోగిని మోసం చేసి ఏకంగా రూ.63 లక్షలు దోచుకున్నారు. దీనిపై దర్యాప్తు జరిపిన పోలీసులు సైబర్ ముఠాను ఛేదించారు.

దేవాస్‌కు చెందిన రిటైర్డ్ ఉద్యోగి సురేశ్ ఇంగ్లేకు ఈ ఏడాది మార్చిలో కొందరు వ్యక్తులు ఫోన్ చేశారు. అనంతరం వీడియో కాల్స్ చేసి తాము కేంద్ర ప్రభుత్వ టెలికమ్యూనికేషన్ శాఖ, ముంబయి క్రైమ్ బ్రాంచ్, సీబీఐ అధికారులమంటూ పరిచయం చేసుకున్నారు. ఓ మనీలాండరింగ్ కేసులో తన పేరు ఉందని, అరెస్టు తప్పదని బెదిరించారు. దీంతో బాధితుడు తీవ్ర భయాందోళనకు గురయ్యాడు. కేసు నుంచి బయటపడాలంటే దర్యాప్తులో భాగంగా తన బ్యాంకు ఖాతాలు, పెట్టుబడుల వివరాలు చెప్పాలని నిందితులు ఒత్తిడి చేశారు. సుమారు ఎనిమిది రోజుల పాటు అతడిని మానసికంగా వేధిస్తూ, వివిధ బ్యాంకు ఖాతాలకు డబ్బులు బదిలీ చేయించారు. ఇలా దశలవారీగా సుమారు రూ.63 లక్షలను కొల్లగొట్టారు.

**ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు**

దీంతో తాను మోసపోయినట్లు గుర్తించిన సురేశ్ ఇంగ్లే ఏప్రిల్ 3న సైబర్ హెల్ప్‌లైన్ 1930కు ఫిర్యాదు చేశారు. ఈ కేసును తీవ్రంగా పరిగణించిన దేవాస్ పోలీసులు వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. మరుసటి రోజు నుంచే ప్రత్యేక దర్యాప్తు చేపట్టారు. నిందితుల ఫోన్ నంబర్లు, బ్యాంకు ఖాతాలు, లావాదేవీలను పోలీసులు సాంకేతికంగా విశ్లేషించారు. డబ్బులు ఏయే ఖాతాలకు బదిలీ అయ్యాయి? ఆ ఖాతాలను ఎవరు నిర్వహిస్తున్నారు? నగదు ఎక్కడికి చేరుతోంది? అనే కోణాల్లో దర్యాప్తు కొనసాగించారు. ఈ క్రమంలో మోసానికి పాల్పడిన వ్యక్తులు ఒక్క రాష్ట్రానికి పరిమితం కాలేదని తేలింది.



**127 రోజుల ఆపరేషన్- 17 రాష్ట్రాల్లో వేట**

అంతర్రాష్ట్ర సైబర్ నెట్‌వర్క్‌ను ఛేదించేందుకు దేవాస్ పోలీసులు భారీ ఆపరేషన్ చేపట్టారు. మొత్తం 127 రోజుల పాటు 70 మంది పోలీసులతో 19 ప్రత్యేక బృందాలు నిరంతరం పనిచేశాయి. సాంకేతిక ఆధారాలను అనుసరిస్తూ నిందితుల కదలికలను గుర్తించారు. ఈ ఆపరేషన్‌లో పోలీసు బృందాలు సుమారు 58,315 కిలోమీటర్లు ప్రయాణించాయి. రాజస్థాన్, గుజరాత్, మహారాష్ట్ర, కర్ణాటక, ఢిల్లీ, బిహార్‌తో పాటు మొత్తం 17 రాష్ట్రాల్లోని 33 జిల్లాల్లో దాడులు నిర్వహించారు. చివరకు 12 మంది సైబర్ నేరగాళ్లను అదుపులోకి తీసుకున్నారు.

**రూ.54.84 లక్షల నగదు స్వాధీనం**

ఈ కేసులో నిందితుల నుంచి పోలీసులు రూ.54.84 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. అరెస్టైన 12 మందిలో 11 మందిని కోర్టులో హాజరుపరిచి జైలుకు తరలించారు. బంగాల్?కు చెందిన కమల్‌కాంతిని మాత్రం పోలీసులు తమ అదుపులోకి తీసుకుని మరింత విచారిస్తున్నారు. ఈ ముఠా కార్యకలాపాల వెనుక మరికొందరు ఉన్నారా? దేశంలోని ఇతర ప్రాంతాల్లోనూ ఇలాంటి మోసాలకు పాల్పడ్డారా? అనే అంశాలపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. బ్యాంకు ఖాతాలు, మొబైల్ నంబర్లు, నగదు లావాదేవీల ఆధారంగా నెట్‌వర్క్‌లోని ఇతర వ్యక్తులను గుర్తించే ప్రయత్నం చేస్తున్నారు.

**డిజిటల్ అరెస్ట్ అంటూ బెదిరిస్తే నమ్మొద్దు**

కేసు వివరాలను దేవాస్ ఎస్పీ పునీత్ గెహ్లోత్ మీడియాకు వెల్లడించారు. డిజిటల్ అరెస్ట్ అంటూ పోలీసులు లేదా దర్యాప్తు సంస్థలు ఎవరినీ వీడియో కాల్‌లో నిర్బంధించవని ఆయన స్పష్టం చేశారు. అధికారుల పేరుతో ఫోన్ లేదా వీడియో కాల్ చేసి కేసులో ఇరికిస్తామని, అరెస్టు చేస్తామని బెదిరిస్తూ డబ్బులు అడిగితే అది సైబర్ మోసంగా భావించాలని సూచించారు. తెలియని వ్యక్తులు పోలీసు, సీబీఐ, క్రైమ్ బ్రాంచ్, టెలికమ్యూనికేషన్ శాఖ వంటి సంస్థల పేర్లు చెప్పినా వెంటనే నమ్మొద్దని పోలీసులు హెచ్చరించారు. ఎలాంటి పరిస్థితుల్లోనూ భయపడి డబ్బులు బదిలీ చేయకూడదని తెలిపారు. అనుమానం వచ్చిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని, సైబర్ మోసానికి గురైతే 1930 సైబర్ హెల్ప్‌లైన్‌ను సంప్రదించాలని సూచించారు.

# పండుగ వేళ చక్కెర ధరల మంట- కృత్రిమ కొరత సృష్టించడమే కారణమా?

చక్కెర ధరలు ఆకాశాన్నంటడంతో ఈ ఏడాది పండుగ సీజన్ చేదు అనుభవాన్ని మిగుల్చుతుందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. 2వారాల వ్యవధిలోనే కిలో చక్కెర ధర రూ.20 వరకు పెరిగింది. దేశంలోని కొన్ని ప్రాంతాల్లో కిలో చక్కెర ధర రూ.65నుంచి రూ.70కు చేరింది. ఈ పరిణామాల నేపథ్యంలో చక్కెర ధరలను కట్టడి చేసేందుకు ప్రభుత్వం పలు చర్యలు చేపట్టింది. దేశీయంగా తగినంత మేర చక్కెర నిల్వలు ఉన్నప్పటికీ, పరిశ్రమ వర్గాలే కృత్రిమ కొరత సృష్టించి, ధరల పెరుగుదలకు కారణమవుతున్నాయని ప్రభుత్వవర్గాలు అంటున్నాయి. పండుగల సీజన్ ఆరంభంలో చక్కెర ధరలు అమాంతం పెరగటంతో అటు ప్రజలు ఇటు చిన్నవ్యాపారులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. పండుగల సీజన్ మిఠాయిలు తప్పనిసరి కావటంతో చక్కెరకు డిమాండ్ పెరిగి వాటి ధరలు మరింత పెరిగే ప్రమాదం ఉందని అంటున్నారు. ధరల నియంత్రణకు ప్రభుత్వం పలుచర్యలు చేపట్టినప్పటికీ, ఇప్పటికిప్పుడు చక్కెరధరలు తగ్గే అవకాశం లేదని వ్యాపారవర్గాలు అంటున్నాయి. చక్కెర ధరలు పెరగటంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఆహార పదార్థాల ధరలు నిరంతరంగా పెరుగుతుండటం కుటుంబ బడ్జెట్‌పై తీవ్ర ప్రభావం పడుతున్నట్లు వినియోగదారులు అంటున్నారు.

**చిన్న వ్యాపారులపై పెరుగుతున్న భారం**

పండుగల సీజన్‌లోనే చక్కెర ధరలు పెరగటంపై చిన్న వ్యాపారులు ఇబ్బంది పడుతున్నారు. నిత్యావసరాల ధరలు పెరుగుతున్నా పాత ధరలకే విక్రయించడం వల్ల తాము



నష్టపోతున్నామని వ్యాపారులు అంటున్నారు. ఇథనాల్ ఉత్పత్తి కోసం చక్కెరను మళ్లించడం వల్లే ధరలు పెరుగుతున్నాయనే వాదనలను ప్రభుత్వం తిరస్కరించింది. దేశీయ అవసరాలను తీర్చేందుకు తగినంత నిల్వలు ఉన్నప్పటికీ, పరిశ్రమవర్గాలే కృత్రిమ కొరత సృష్టించి ధరలు పెరుగుదలకు కారణమవుతున్నాయని ప్రభుత్వం ఆరోపించింది.

**తగ్గిన చక్కెర ఉత్పత్తి**

2025-26మార్కెటింగ్ సంవత్సరానికి చక్కెర ఉత్పత్తి 306లక్షల టన్నులకు పడిపోయిందని ప్రభుత్వం తెలిపింది. చెరుకు పంటకు చీడపీడలు, విపరీతమైన వర్షాలతో నీరు నిలిచిపోవడం వంటి కారణాల వల్ల ఉత్పత్తి, మునుపటి అంచనా 343లక్షల టన్నుల నుంచి తగ్గింది. చక్కెర మార్కెటింగ్ సంవత్సరం అక్టోబర్ నుంచి సెప్టెంబర్ వరకు ఉంటుంది. దేశీయ డిమాండ్ దాదాపు 290లక్షల టన్నులు ఉందన్నారు. ఉత్పత్తి పడిపోయినప్పటికీ దేశీయ అవసరాలకు మించి చక్కెర ఉత్పత్తి జరుగుతోందని వ్యాపార రంగ నిపుణులు పేర్కొంటున్నారు. అయితే, పండుగ డిమాండ్ కారణంగా ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని వారు చెబుతున్నారు.

**10 లక్షల టన్నుల చక్కెర దిగుమతులు**

అక్టోబర్ 31నాటికి 10 లక్షల టన్నుల చక్కెర దిగుమతులను అనుమతించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఓపెన్ మార్కెట్‌లో మరింత చక్కెర అందుబాటులో ఉండేలా సాఫ్ట్ డ్రింక్, ఐస్‌క్రీమ్ తయారీదారుల వంటి డీలర్లు, బల్క్ కన్స్యూమర్లకు స్టాక్-హోల్డింగ్ పరిమితులను కూడా కఠినతరం చేయనున్నట్లు తెలిపింది. సాధారణంగా ఏడాదిలో అత్యంత తీయగా గడిచే ఈ పండుగ సమయం ప్రస్తుతానికి వినియోగదారులకు ఒక చేదు అనుభవంతో మొదలవుతోంది. సాధారణంగా భారత్‌లో ఏటా 28 నుంచి 29 మిలియన్ టన్నుల చక్కెర వినియోగం ఉంటుంది. ప్రస్తుతానికి అక్టోబరులో కొత్త చెరకు క్రషింగ్ సీజన్ ప్రారంభమయ్యే వరకు దేశంలో సరిపడా నిల్వలు ఉన్నాయని ప్రభుత్వం భరోసా ఇచ్చింది. పండగల సీజన్‌లో ఇబ్బంది లేకుండా, సరఫరాను మరింత పెంచేందుకు రాష్ట్రాలు, చక్కెర మిల్లులు అక్టోబర్ 15 నుంచే క్రషింగ్ (చెరకు నుంచి చక్కెర, బెల్లం తయారు చేయడం) ప్రారంభించాలని కేంద్రం సూచించింది. దీని వల్ల అక్టోబరులో సాధారణంగా ఉత్పత్తి అయ్యే 3-4 లక్షల టన్నులతో పోలిస్తే 10 లక్షల టన్నులకుపైగా చక్కెర ఉత్పత్తి కావొచ్చని ప్రభుత్వం అంచనా వేస్తోంది. దీంతో పండగల సమయంలో మార్కెట్లో సరఫరా పెరిగి, ధరలపై ఒత్తిడి కూడా తగ్గే అవకాశం ఉందని భావిస్తోంది.

## జంతర్ మంతర్ ప్రొటెస్ట్




జంతర్ మంతర్ నిరసనకారులపై పోలీసులు బలప్రయోగం చేశారనే ఆరోపణలపై విచారణ జరుపుతున్న ఉన్నత స్థాయి కమిటీకి సోమవారం సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. నీట్? పేపర్ లీకేజీకి వ్యతిరేకంగా పోరాడుతున్న సమయంలో మహిళా నిరసనకారులపై జరిగిన లైంగిక వేధింపుల ఫిర్యాదులకే మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని సదరు కమిటీని కోరినట్లు భారత ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. సీజేఐ సూర్యకాంత్, జస్టిస్ జోయ్ మాల్య బాగ్చీ, జస్టిస్ వి.మోహనలతో కూడిన ధర్మాసనం ముందు సీనియర్ న్యాయవాది శోభా గుప్త తన వాదనలు వినిపించారు. "నీట్? పేపర్ లీకేజీకి వ్యతిరేకంగా పోరాడుతున్న సమయంలో కొంత మంది బాలికలు తాము లైంగిక వేధింపులకు గురయ్యామని చెబుతున్నారు. సోషల్ మీడియాలో కూడా ఇలాంటి వార్తలు వస్తున్నాయి. అందుకే ఈ విషయాన్ని సుమోటోగా విచారణకు స్వీకరించాలని నేను ధర్మాసనాన్ని కోరుతున్నాను" అని సీనియర్ న్యాయవాది శోభా గుప్తా పేర్కొన్నారు. దీనిపై స్పందించిన సుప్రీంకోర్టు, ఇప్పటికే దాఖలైన ఓ రిట్ పిటిషన్?లో ఈ విషయాలు అన్నీ ఉన్నాయని తెలిపింది. వెంటనే స్పందించిన సీనియర్ న్యాయవాది శోభా గుప్తా, మహిళలపై జరిగిన లైంగిక వేధింపులను ప్రత్యేకంగా చూడాలని కోరారు. ఇందుకోసం ఒక జిల్లా జడ్జిని లేదా ప్రత్యేక అధికారిని నియమిస్తే, బాధితులు నేరుగా ఫిర్యాదులు చేయడానికి వీలవుతుందని అన్నారు. ఆమె వాదనలు విన్న సీజేఐ, తాము ఇచ్చిన ఉత్తర్వుల్లో ఈ విషయాన్ని స్పష్టంగా రాశామని చెప్పారు. లైంగిక వేధింపుల గురించి మహిళా నిరసనకారులు ఇచ్చిన ఫిర్యాదులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని తాము ఉన్నత స్థాయి విచారణ కమిటీని ఆదేశించామన్నారు. అలాగే ఒక మధ్యంతర నివేదిక కూడా ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా, బాధితుల ఫిర్యాదులు కమిటీ వరకు చేరడంలో ఇబ్బందులు లేదా ఆటంకాలు ఏర్పడవచ్చని శోభా గుప్తా ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే ఒక ప్రత్యేక ఈ-మెయిల్? ఐడీ ఇచ్చి, ఒక అధికారిని కేటాయించి, దీనికి బాగా ప్రాచుర్యం కల్పించాలని ఆమె కోరారు. ఆమె వాదనలు విన్న చీఫ్? జస్టిస్? సూర్యకాంత్? 'మీ ఆందోళన సరైనదే'నని అన్నారు. నోడల్ అధికారిని నియమించే అధికారాన్ని కమిటీ ఛైర్మన్?కు ఇచ్చామని అన్నారు. ఆ నియామకం పూర్తి కాగానే, ఫిర్యాదులు ఎలా చేయాలో అధికారికంగా తెలియజేస్తామన్నారు. అప్పుడు బాధితులు ఎవరైనా సరే నేరుగా ఆ నోడల్ అధికారికి తమ ఫిర్యాదులు అందజేయవచ్చని స్పష్టం చేశారు. గత నెలలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నీట్ పేపర్ లీకేజీకి వ్యతిరేకంగా కాక్రోచ్ జనతాపార్టీ (సీజేపీ) నేతృత్వంలో విద్యార్థులు నిరసనలు చేపట్టారు. అందులో భాగంగా సంసద్ ఛలో కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా నిరసనకారులకు, పోలీసులకు మధ్య ఘర్షణ జరిగింది. విద్యార్థులను చెదరగొట్టేందుకు పోలీసులు లాఠీ ఛార్జ్ చేశారు. బాష్పవాయువు ప్రయోగించారు. ఈ ఘర్షణలో విద్యార్థులతో పాటు పలువురు పోలీసులకు కూడా గాయాలయ్యాయి. ఈ ఘటనపై విచారణ జరిపేందుకు ఆగస్టు 20న సుప్రీంకోర్టు ఐదుగురు సభ్యులతో ఒక ఉన్నత స్థాయి విచారణ కమిటీని ఏర్పాటు చేసింది. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్? ఆర్?. సుభాష్ రెడ్డిని ఈ కమిటీకి ఛైర్మన్?గా నియమించింది. ఈ కమిటీలో పంజాబ్?, హరియాణా హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్? రవిశంకర్? ఝా, ఢిల్లీ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్? శాలిందర్ కౌర్?, సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్? మాజీ డైరెక్టర్? రిషి కుమార్ శుక్లా, మేఘాలయ రిటైర్డ్? డైరెక్టర్? జనరల్ ఆఫ్ పోలీస్? డాక్టర్? ఎల్?.ఆర్?.బిష్ణోయ్?లు సభ్యులుగా ఉన్నారు.

## కెనడా దిగుమతులపై 50 శాతం సుంకాలు..



అమెరికా, కెనడా దేశాల మధ్య నెలకొన్న వాణిజ్య యుద్ధం మరింత తీవ్రరూపం దాల్చింది. కెనడా నుంచి దిగుమతి అయ్యే కార్లు, ట్రక్కులు, వాహన విడిభాగాలు, ఉక్కుపై ఏకంగా 50 శాతం మేర సుంకాలను విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. ఈ కొత్త టారిఫ్‌లు 2027 జనవరి 1 నుంచి అమల్లోకి వస్తాయని ఆయన స్పష్టం చేశారు. తమ దేశ వ్యవసాయ ఉత్పత్తులపై కెనడా అధిక సుంకాలను విధిస్తోందని, దీనివల్ల అమెరికా రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతోందని ట్రంప్ ఆరోపించారు. కెనడా వైఖరి కారణంగానే తమకు 60 బిలియన్ డాలర్ల వాణిజ్య లోటు ఏర్పడిందని ఆయన మండిపడ్డారు. ఇకపై కెనడాను ప్రత్యేక దేశంగా పరిగణించబోమని, వాణిజ్య వ్యవహారాల్లో ఆ దేశంతో కలిసి ముందుకు సాగడం కష్టంగా మారిందని వ్యాఖ్యానించారు. కెనడా వాణిజ్యంలో 95 శాతం వాటా అమెరికాతోనే ముడిపడి ఉందని, తమతోనే ఆ దేశానికి అత్యధిక అవసరం ఉందని ట్రంప్ పేర్కొన్నారు. అయితే, అమెరికాలో తయారైన వస్తువులకు మాత్రం ఈ సుంకాల నుంచి మినహాయింపు ఉంటుందని ఆయన వెల్లడించారు. ఇరు దేశాల మధ్య ఇటీవల జరిగిన వాణిజ్య చర్చలు విఫలమవ్వడంతోనే ట్రంప్ ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ట్రంప్ నిర్ణయంపై కెనడా ప్రధాని మార్క్ కార్నీ తీవ్రంగా స్పందించారు. అమెరికాపై ప్రతీకార సుంకాలను విధిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ సుంకాలు సెప్టెంబర్ 8 నుంచే అమల్లోకి వస్తాయని ఆయన వెల్లడించారు. ఇప్పటికే కెనడాకు చెందిన 20 బిలియన్ డాలర్ల విలువైన వస్తువులపై అమెరికా 50 శాతం సుంకాలను విధించిన నేపథ్యంలో, తాజా పరిణామాలతో ఇరు దేశాల మధ్య వాణిజ్య పోరు మరింత ముదిరే అవకాశం ఉంది.

## పుతిన్‌తో జైశంకర్ భేటీ..

### ప్రధాని మోదీ 'పర్సనల్ మెసేజ్' అందజేత

భారత విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్ సోమవారం మాస్కోలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పంపిన 'వ్యక్తిగత సందేశాన్ని' ఆయన పుతిన్‌కు అందజేశారు. అయితే ఆ 'పర్సనల్ మెసేజ్'లో ఏముందన్నది ఆయన వెల్లడించలేదు. ఈ సమావేశంలో ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలతో పాటు అంతర్జాతీయ పరిణామాలపై ఇరువురు నేతలు లోతుగా చర్చించారు. భారత్-రష్యా మధ్య వాణిజ్యం, ఆర్థిక, శాస్త్ర సాంకేతిక, సాంస్కృతిక సహకారంపై జరిగిన 27వ అంతర్-ప్రభుత్వ కమిషన్ సమావేశం వివరాలను జైశంకర్, ఈ సందర్భంగా పుతిన్‌కు వివరించారు. రష్యా ఉప ప్రధాని డెనిస్ మాంటురోవ్‌తో కలిసి జైశంకర్ ఈ సమావేశానికి సంయుక్తంగా అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పుతిన్ మాట్లాడుతూ, భారత్-రష్యా మధ్య చిరకాలంగా అత్యంత దృఢమైన సంబంధాలు కొనసాగుతున్నాయని ప్రశంసించారు.

## ఏపీలో ఫ్రెండ్లీ పోటీ తప్పదా

**విజయవాడ:** రాష్ట్ర స్థాయిలో తెలుగుదేశం, జనసేన, బీజేపీలు కలిసి ఉమ్మడిగా అధికారంలో ఉన్నప్పటికీ, క్షేత్రస్థాయికి వచ్చేసరికి స్థానిక సంస్థల ఎన్నికల సమీకరణాలు పూర్తిగా భిన్నమైన పరిస్థితులు కనిపిస్తున్నాయి. అసెంబ్లీ , పార్లమెంట్ ఎన్నికల్లో సీట్ల సర్దుబాటు సాధ్యమైనప్పటికీ, గ్రామ పంచాయతీ, వార్డు, ఎంపీటీసీ స్థాయిల్లో ప్రతి గ్రామంలోనూ తరతరాలుగా?రాష్ట్ర స్థాయిలో తెలుగుదేశం, జనసేన, బీజేపీలు కలిసి ఉమ్మడిగా అధికారంలో ఉన్నప్పటికీ, క్షేత్రస్థాయికి వచ్చేసరికి స్థానిక సంస్థల ఎన్నికల సమీకరణాలు పూర్తిగా భిన్నమైన పరిస్థితులు కనిపిస్తున్నాయి. అసెంబ్లీ , పార్లమెంట్ ఎన్నికల్లో సీట్ల సర్దుబాటు సాధ్యమైనప్పటికీ, గ్రామ పంచాయతీ, వార్డు, ఎంపీటీసీ స్థాయిల్లో ప్రతి గ్రామంలోనూ తరతరాలుగా ఉన్న స్థానిక వర్గ పోరాటాలు, వ్యక్తిగత పట్టు ఈ ప్రక్రియను సంక్లిష్టం చేస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి నాయకుడూ తన సొంత ఉనికిని కాపాడుకోవాలని భావించడం వల్ల పార్టీ అధిష్ఠానాల నిర్ణయాలకు లోబడి సీట్లను త్యాగం చేయడం క్షేత్రస్థాయి కేడర్‌కు కష్టతరంగా మారుతోంది.గ్రామ రాజకీయాల్లో దశాబ్దాలుగా ఉన్న స్థానిక ఆధిపత్య పోరాటాలు కూటమి ఐక్యతకు ప్రధాన పరీక్షగా మారాయి. ఒకే పంచాయతీ లేదా వార్డులో టీడీపీ, జనసేన పార్టీల నుంచి బలమైన నాయకులు ఉండటం వల్ల, ఏ ఒక్కరికి టికెట్ ఇచ్చినా రెండో వర్గంలో తీవ్ర అసంతృప్తి చెలరేగే అవకాశం ఉంది. గ్రామాల్లో తమ ఉనికి కోల్పోతే భవిష్యత్ రాజకీయ భవితవ్యం ప్రమాదంలో పడుతుందని కింది స్థాయి నాయకులు ఆందోళన చెందుతున్నారు. అధిష్ఠానం ఒత్తిడి తెచ్చినా స్థానికంగా సర్దుబాటు కావడం అసాధ్యమని భావించే ప్రాంతాల్లో స్వతంత్రులుగానైనా బరిలోకి దిగాలనే ధోరణి స్పష్టంగా కనిపిస్తోంది.అధికారికంగా ఒకే అభ్యర్థిని బలవంతంగా రుద్దడం కంటే స్నేహపూర్వక పోటీలు ఖాయంగా కనిపిస్తోంది. పంచాయతీ ఎన్నికలు పార్టీ చిహ్నాల ప్రాతిపదికన జరగకపోవడం కూడా క్షేత్రస్థాయి నాయకులకు తమ వ్యక్తిగత బలాన్ని నిరూపించుకునే అవకాశాన్ని కల్పిస్తుంది. రెండు కూటమి పార్టీల నేతలు బరిలో ఉన్నప్పటికీ, ప్రచారంలో హద్దులు దాటకుండా విపక్ష వైఎస్సార్‌సీపీకి మైలేజ్ రాకుండా చూసుకోవాల్సిన అవసరం కనిపిస్తోంది.కూటమి అధిష్ఠానానికి స్థానిక సమన్వయం అతిపెద్ద పరీక్షగా నిలవనుంది. సమన్వయ కమిటీల ద్వారా సర్దుబాటు ప్రక్రియను ముందస్తుగానే పూర్తి చేయడం, నామినేటెడ్ లేదా ఇతర స్థానిక పదవుల హామీలతో అసంతృప్త నేతలను బుజ్జగించడంపై నాయకత్వం దృష్టి సారించింది. కింది స్థాయిలో ఘర్షణ వాతావరణం ఏర్పడితే అది ప్రభుత్వంపై ఉన్న సానుకూలతను ప్రభావితం చేస్తుందనే భావనతో, ప్రతి నియోజకవర్గంలో మంత్రులు, ఎమ్మెల్యేలు నేరుగా రంగంలోకి దిగి సర్దుబాటు చేసే ప్రయత్నాలు గట్టిగా చేయాల్సి ఉంది.

## స్థానిక పోరుకు రంగం సిద్ధం

-మొదటిపేజీ తరువాయి



సమాచారమైనా కమిషన్ నేరుగా పత్రికా ప్రకటన లేదా మీడియా సమావేశం ద్వారా మాత్రమే ప్రజల దృష్టికి తీసుకువస్తుందని పునేఠా స్పష్టం చేశారు. అనధికారిక వనరులు, సోషల్ మీడియా వేదికల ద్వారా వచ్చే సమాచారాన్ని అధికారికమైనదిగా పరిగణించరాదని కోరారు. తదుపరి అధికారిక ప్రకటన వెలువడే వరకు ప్రజలు ప్రజాప్రతినిధులు ధ్రువీకరించిన అధికారిక సమాచారంపైనే ఆధారపడాలని సూచించారు.

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగం సన్నద్ధమవుతోంది. ఇప్పటికే 87 పుర, నగరపాలికలతో పాటు 13,341 గ్రామ పంచాయతీల్లో ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉన్నట్లు రాష్ట్ర పురపాలక, పంచాయతీరాజ్ శాఖలు స్పష్టం చేశాయి. ఎన్నికల సన్నద్ధతపై రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా నిర్వహించిన ఉన్నతస్థాయి సమావేశంలో ఈ మేరకు రెండు శాఖలు వేర్వేరుగా నివేదికలు సమర్పించాయి.

డివిజన్లు, వార్డుల పునర్విభజనపై కోర్టులో ఉన్న కేసులు పరిష్కారమైతే 87 పుర, నగరపాలక సంస్థలు, నగర పంచాయతీల్లో ఎన్నికల ప్రక్రియను వెంటనే ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నట్లు పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ స్పష్టం చేసింది. కోర్టు తీర్పు ప్రభుత్వానికి అనుకూలంగా వచ్చిన 20 రోజుల్లోనే వంద చోట్ల పునర్విభజన ప్రక్రియను పూర్తి చేస్తామని వెల్లడించింది.

# స్థానిక ఎన్నికల్లో వైసిపి వారసులు..



**గుంటూరు :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్లలో ఒకరకమైన బెంగ కనిపిస్తోంది. వారికి పార్టీ భవిష్యత్ కంటే.. తమ పిల్లల భవిష్యత్తును సెట్ చేయడమే ఒక కర్తవ్యంలా మారింది. క్షేత్రస్థాయిలో పార్టీ పరిస్థితి చూస్తే ఏమంత బాగాలేదు. పైగా అధినేత జగన్మోహన్ రెడ్డి వైఖరి గురించి వారికి తెలియనిది కాదు. అందుకే ఎక్కువ మంది ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలపై ఫోకస్ పెడుతున్నారు. : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్లలో ఒకరకమైన బెంగ కనిపిస్తోంది. వారికి పార్టీ భవిష్యత్ కంటే.. తమ పిల్లల భవిష్యత్తును సెట్ చేయడమే ఒక కర్తవ్యంలా మారింది. క్షేత్రస్థాయిలో పార్టీ పరిస్థితి చూస్తే ఏమంత బాగాలేదు. పైగా అధినేత జగన్మోహన్ రెడ్డి వైఖరి గురించి వారికి తెలియనిది కాదు. అందుకే ఎక్కువ మంది ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలపై ఫోకస్ పెడుతున్నారు. అక్కడ పార్టీ పరిస్థితి మెరుగుపడిందా? పర్వాలేదు. లేకుంటే పార్టీని వదిలి సేఫ్ జోన్ లో తమ వారసులను నిలపాలన్న ఆలోచనతో ఉన్నట్లు కనిపిస్తోంది. 2029 ఎన్నికలు దాటితే చాలామంది ఏడుపదుల వయసు దాటుతారు. అప్పటికి తమ వారసుల రాజకీయ భవిష్యత్తు సెట్ అవుతుందా? లేదా? అనే అనుమానంతో ఉన్నారు.ప్రస్తుతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నేతలుగా ధర్మాన బ్రదర్స్, బొత్స సత్యనారాయణ, తమ్మినేని సీతారాం లాంటి నేతలు ఉన్నారు. మొన్నటి ఎన్నికల్లోనే తమ పిల్లలకు టికెట్లు ఇవ్వాలని ధర్మాన బ్రదర్స్ కోరారు. కానీ అందుకు జగన్ అంగీకరించలేదు. అయితే ఇప్పుడు 2029 ఎన్నికల వరకు వేచి చూసే కంటే.. స్థానిక ఎన్నికల్లోనే తమ పిల్లలను బరిలో దించాలని ధర్మాన బ్రదర్స్ చూస్తున్నట్లు తెలుస్తోంది. ధర్మాన కృష్ణ దాస్ కుమారుడిని జిల్లా పరిషత్ చైర్మన్ గాను.. ధర్మాన ప్రసాదరావు కుమారుడ్ని శ్రీకాకుళం నగరపాలక సంస్థ మేయర్ గాను రంగంలోకి దించాలని భావిస్తున్నట్లు సమాచారం. ప్రత్యక్ష ఎన్నికలు కావడంతో అక్కడ వచ్చే ఓట్ల ప్రభావం, ఫలితాలను అంచనా వేసుకుని 2029 ఎన్నికల నాటికి ఏదో ఒక రాజకీయ నిర్ణయం తీసుకోవాలన్నది ధర్మాన బ్రదర్స్ ఆలోచనగా తెలుస్తోంది.శాసనమండలిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పక్ష నాయకుడిగా ఉన్నారు బొత్స సత్యనారాయణ. ప్రస్తుతం ఆయన అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. అయినా సరే పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. దానికి కారణం వారసులను రాజకీయంగా సెట్ చేయడమే. కుమార్తెతో పాటు కుమారుడు ఇద్దరూ వైద్యులే. కానీ ఇంతవరకు వారు పొలిటికల్ గా సెట్ కాలేదు. అందుకే తన కుమార్తె డాక్టర్ అనూషను జిల్లా పరిషత్ చైర్మన్ గాను.. కుమారుడు సందీప్ ను చీపురుపల్లి ఎమ్మెల్యే గారు చూడాలనుకుంటున్నారు బొత్స. ఇప్పుడు ప్రత్యక్ష ఎన్నికలు కావడంతో తన కుమార్తె పేరును జిల్లా పరిషత్ చైర్పర్సన్ పదవి కోసం జగన్ ఎదుట ప్రతిపాదన పెట్టారు. మరోవైపు తాను ఎంపీగా పోటీ చేయాలనుకుంటే తన కుమారుడికి జిల్లా పరిషత్ పదవి ఇవ్వాలని కోరుతున్నారు తమ్మినేని. అయితే ఈ సీనియర్లంతా అంతిమంగా ఒకటే ఆలోచన చేస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ ఓట్లు, గ్రాఫ్ పెరిగితే పరవాలేదు.. లేకుంటే మాత్రం పార్టీ నుంచి బయటకు వెళ్ళిపోవడమనే నిర్ణయానికి వచ్చే అవకాశం ఉంది. చూడాలి మరి ఏం జరుగుతుందో..

# టూ, త్రీ సిటీస్‌లో హోమ్ స్టేలు




**విజయవాడ :** ఏపీ ప్రభుత్వం వినూత్న ఆలోచన చేస్తోంది. పట్టణాల్లో హోమ్ స్టేలను తీసుకువచ్చే ఆలోచనలో ఉంది. మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఈ హోం స్టేలను నిర్వహించేందుకు ప్లాన్ చేస్తోంది. ఈ మేరకు ఆసక్తి ఉన్నవారి నుంచి దరఖాస్తులను స్వీకరించేందుకు నిర్ణయించింది. ఉత్తర్వులు కూడా జారీ చేసింది. పట్టణాల్లో హోం స్టేలను గుర్తించే పనిలో ఉన్నారు అధికారులు. ఎవరికైనా ఆసక్తి ఉంటే దరఖాస్తు చేసుకోవాలని సూచిస్తున్నారు. సాధారణంగా పట్టణాలకు పనులపై వచ్చేవారు ఉంటారు. నగరాలకు సంబంధించి సందర్శనకు, ఆలయాలకు, పర్యటనల కోసం వస్తుంటారు. అటువంటి వారికి తక్కువ ఖర్చుతో వసతితో పాటు భోజనం అందించేలా ఈ హోమ్ స్టేలను అందుబాటులోకి తెచ్చేందుకు సిద్ధపడుతోంది ఏపీ ప్రభుత్వం. మహిళా సంఘాల ఆధ్వర్యంలో నడిచేలా ఏర్పాట్లు చేస్తోంది.విశాఖ నగరాన్ని తీసుకుందాం. ఇక్కడకు చాలామంది పర్యాటకులు వస్తుంటారు. వారికి సరైన వసతి ఎక్కడ దొరుకుతుందో తెలియదు. అందుకే అధిక ధర వెచ్చించి హోటల్ గదుల్లో దిగుతుంటారు. అటువంటి వారికి ఇబ్బంది లేకుండా ఈ హోం స్టేలను అందుబాటులోకి తెస్తే బాగుంటుంది అనేది రాష్ట్ర ప్రభుత్వ అభిప్రాయం. మరోవైపు సంక్రాంతి సంబరాల సమయంలోనూ వేలాది మంది ఇతర ప్రాంతాల నుంచి గోదావరి జిల్లాలకు వస్తుంటారు. అక్కడే ఉండి సంక్రాంతి వేడుకలను తిలకిస్తుంటారు. అయితే బంధుమిత్రులు ఉన్నవారు పర్వాలేదు కానీ.. లేని వారికి మాత్రం ఇబ్బందులు ఎదురవుతుంటాయి. అటువంటి సమయంలో ఈ హోం స్టేలు అనేవి ఎంతగానో దోహదపడతాయి. సాధారణంగా ప్రముఖ ఆలయాలు సైతం గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువగా ఉంటాయి. వాటిని సందర్శించే సమయంలో సైతం వసతి సమస్య ఏర్పడుతుంది. అటువంటి వారికి సైతం హోమ్ స్టేలు ఎంతగానో ఉపయోగపడతాయి.తక్కువ ధరకు పర్యాటకులకు వసతి కల్పించడంతో పాటు.. మహిళా సంఘాలకు ఉపాధి కల్పించాలి అనేది ఈ హోం స్టేల ఏర్పాటు వెనుక ఉన్న ఉద్దేశం. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో పట్టణ మహిళా సంఘాలు ఆధ్వర్యంలో పట్టణాల్లో హోం స్టేలు సిద్ధం చేసేలా కసరత్తు జరుగుతోంది. అయితే స్థానికంగా ఉన్న సంస్కృతి, సంప్రదాయాలు వారికి వివరించేలా బాధ్యతను కూడా అప్పగిస్తారు. ఎక్కడో అద్దెకు ఉన్నాం అన్న భావన లేకుండా.. అతిధులు మాదిరిగా ఆతిథ్యం పొందే వీలుగా ఈ హోం స్టేలు ఏర్పాటు చేయనున్నారు. ఎవరైనా ఆసక్తి ఉండి దరఖాస్తు చేసుకుంటే ముందుగా ఆ ఇళ్లను అధికారులు పరిశీలిస్తారు. దరఖాస్తు చేసుకున్న వారి సత్ప్రవర్తన కూడా పరిశీలించనున్నారు. వారిపై ఎలాంటి క్రిమినల్ కేసులు కూడా ఉండకూడదు. అలాగే అతిధులకు సదుపాయాలు, గౌరవంగా వ్యవహరించడం వంటి అంశాలపై నిర్వాహకులకు శిక్షణ ఇవ్వనున్నారు హోమ్ స్టేకు కనీసం ఒక బెడ్ రూమ్ రెండు పడకలతో.. గరిష్టంగా ఆరుగదులు 12 బెడ్లతో ఉండాలి. సదరు ఇంటి యజమాని తన కుటుంబంతో అదే ప్రాంతంలో నివాసం ఉండాలి. ఒకవేళ అనుబంధంగా ఉండే బెడ్, బ్రేక్ ఫాస్ట్ కోసం యజమాని, ప్రమోటర్ అదే ప్రాంతంలో నివా నివాసం ఉండాల్సిన అవసరం లేదు. అటువంటి వారు అతిధులకు అవసరం అయినా సేవలు అందించేందుకు ఒక ప్రతినిధిని నియమించుకోవాల్సి ఉంటుంది. కాగా దాదాపు అన్ని ప్రముఖ పట్టణాల్లో మెప్మా అధికారులు అప్పుడే కసరత్తు ప్రారంభించారు.

## రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి

-మొదటిపేజీ తరువాయి

వ్యయంతో పనులు ప్రారంభించింది. కేంద్రం నిధులు సమృద్ధిగా మంజూరు చేసినా, గత ప్రభుత్వ హయాంలో పనులు మాత్రం ముందుకు సాగలేదు. ఈ ప్రాజెక్టు పట్ల తీవ్ర నిర్లక్ష్యం వహించారు. కేవలం అరకొరగా పైప్‌లైన్లు వేయడం మినహా పెద్దగా పనులేమీ పూర్తి చేయలేదు. పైగా, జరిగిన ఆ కాస్త పనుల్లోనూ కనీస నాణ్యతా ప్రమాణాలు పాటించలేదనే విమర్శలు ఉన్నాయి.

**మరో నాలుగేళ్లు పొడిగింపు**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పరిస్థితి పూర్తిగా మారిపోయింది. జల్ జీవన్ మిషన్ పనుల మీద జరిగిన తొలి సమీక్షలోనే ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ పథకాన్ని ప్రాధాన్య క్రమంలో ముందుకు తీసుకువెళ్లాలని దిశానిర్దేశం చేశారు. అయితే అప్పటికే జల్ జీవన్ మిషన్ గడువు ముగిసిపోయింది. దీనివల్ల కేంద్రం వద్ద ఉన్న మిగులు నిధులు ఖర్చు చేసేందుకు వీలు లేకుండా పోయింది. ఈ నేపథ్యంలో వెంటనే రంగంలోకి దిగిన పవన్ కల్యాణ్, కేంద్రంతో సంప్రదింపులు జరిపారు. ఆయన చేసిన ప్రత్యేక ప్రయత్నాలతో జల్ జీవన్ మిషన్‌ను మరో నాలుగేళ్ల పాటు పొడిగించేందుకు కేంద్రం సానుకూలంగా స్పందించి అంగీకారం తెలిపింది. దీంతో పులివెందుల మెగా తాగునీటి సరఫరా పథకానికి మళ్లీ ఊపిరి పోసినట్లయింది.

**96 శాతం పనులు పూర్తి**

నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసేందుకు పవన్ కల్యాణ్ ప్రత్యేక చర్యలు చేపట్టారు. గాడి తప్పిన పనులను దారిలోకి తెచ్చి, పనులు వేగవంతంగా పూర్తయ్యేలా నిరంతరం పర్యవేక్షించారు. ఆయన నిబద్ధత ఫలితంగా ప్రాజెక్టులో రూ. 426 కోట్ల విలువైన 96 శాతం పనులు ఇప్పటికే పూర్తయ్యాయి. ఒక్క పులివెందుల తాగునీటి పథకానికే దాదాపు రూ. 280 కోట్లు కేటాయించి పనుల్లో వేగం పెంచారు. ప్రస్తుతం పులివెందుల, సింహాద్రిపురం మండలాలకు ఈ పథకం ద్వారా సురక్షిత తాగునీరు అందుతోంది. అటు లింగాల మండలం పరిధిలోని 27 ఆవాసాలకు గాను 24 ఆవాసాలకు త్వరలోనే తాగునీరు అందనుంది.

**తుది దశకు చేరిన నిర్మాణాలు**

ఈ వాటర్ గ్రిడ్ ప్రాజెక్టులో అత్యంత కీలకమైన ఇంటేక్ వెల్ పునరుద్ధరణ పనులు ఇప్పటికే పూర్తయ్యాయి. 65 మిలియన్ లీటర్ల సామర్థ్యం గల నీటి శుద్ధి ప్లాంట్లు కూడా పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చాయి. మొత్తం 1,111 కిలోమీటర్ల పైప్‌లైన్ నిర్మాణానికి గాను ఏకంగా 1,106 కిలోమీటర్ల మేర పనులు పూర్తయ్యాయి. ఓవర్‌హెడ్ ట్యాంకులు, గ్రౌండ్ లెవల్ రిజర్వాయర్ల నిర్మాణాలు దాదాపు తుది దశకు చేరుకున్నాయని ఉప ముఖ్యమంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో వెల్లడించింది. ప్రజలకు ప్రాథమిక అవసరమైన తాగునీటిని అందించేందుకు, రాజకీయాలకు అతీతంగా కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని స్పష్టం చేసింది. ఈ దిశగా గ్రామీణ తాగునీటి సరఫరా విభాగం అధికారులు ఈ మెగా వాటర్ గ్రిడ్ పనులను శరవేగంగా ముందుకు తీసుకువెళ్తున్నారు.

## ఎల్‌నినో దృష్ట్యా కృష్ణా జలాలను తాగునీటికే వాడుకోవాలి




హైదరాబాద్ జలసౌధలో కృష్ణానదీ యాజమాన్య బోర్డు త్రిసభ్య కమిటీ భేటీ ఎలాంటి నిర్ణయం తీసుకోకుండానే వాయిదా పడింది. కేఆర్ఎంబీ సభ్య కార్యదర్శి సతీశ్ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. భేటీకి తెలంగాణ ఈఎన్సీ రమేశ్ బాబు, ఏపీ తరపున ఈఎన్సీ నరసింహామూర్తి హాజరయ్యారు. నాగార్జునసాగర్, శ్రీశైలం జలాశయాల్లో అందుబాటులో ఉన్న నీటి పంపిణీపై ఈ భేటీలో చర్చలు జరిపారు. రాయలసీమ, పల్నాడు ప్రాంతాల్లో తాగునీటి అవసరాలకుగానూ నీటి విడుదలపై చర్చించేందుకు త్రిసభ్య కమిటీని సమావేశ పర్చారు.

**47 ్రవీజలకు సూత్రప్రాయంగా అంగీకరం**

శ్రీశైలం, నాగార్జునసాగర్ నుంచి ఈ ఏడాది మొత్తం నీటి వాడకంపై తెలంగాణ ప్రతిపాదించగా ఏపీ తరపున అక్టోబర్ వరకే ప్రతిపాదించినట్లు ఏపీ జుచీజ నరసింహమూర్తి తెలిపారు. అప్పటివరకు 47 ్రవీజలు అడిగామని ఇందుకు సూత్రప్రాయంగా అంగీకరించినట్లు చెప్పారు. రెండురాష్ట్రాల వాటా అంశం చర్చకు రాలేదని సెప్టెంబర్ 4న మరోసారి సమావేశమై చర్చిస్తామని జుచీజ నరసింహమూర్తి స్పష్టం చేశారు.

**ఎల్‌నినో దృష్ట్యా తాగునీటికే**

సాగర్, శ్రీశైలం నీటి వాటాలపై చర్చించామని తెలంగాణ ఈఎన్సీ రఘువర్ధన్ తెలిపారు. ఎల్‌నినో దృష్ట్యా తాగునీటికే వాడుకోవాలని త్రిసభ్య కమిటీ నిర్ణయం తీసుకుందని అన్నారు. తాగునీటికి 50:50 నిష్పత్తిలో వాడుకోవాలని చెప్పామని, పోతిరెడ్డిపాడు నుంచి ఎక్కువ నీరు వాడుకుంటున్నారని ఫిర్యాదు చేశామని పేర్కొన్నారు.

"ఎల్‌నినో దృష్ట్యా శ్రీశైలం, నాగార్జునసాగర్ నుంచి కృష్ణా జలాలను తాగునీటినే వాడుకోవాలని సూత్రప్రాయంగా నిర్ణయించాం. ఏడాది మొత్తం నీటి వాడకంపై తెలంగాణ ప్రతిపాదించింది. మేం అక్టోబర్ వరకే ప్రతిపాదించాం. అప్పటివరకు 47 టీఎంసీలు అడిగాం, సూత్రప్రాయంగా అంగీకరించారు. రెండు రాష్ట్రాల వాటా అంశం చర్చకు రాలేదు. సెప్టెంబర్ 4న మళ్లీ సమావేశమై చర్చిస్తాం." "నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టలలో నీటి వాటాలపై చర్చ జరిగింది. ఎల్?నినో పరిస్థితుల దృష్ట్యా త్రాగునీటి కోసం మాత్రమే నీటిని వాడుకోవాలని త్రిసభ్య కమిటీలో నిర్ణయించారు. తాగునీటి కోసం 50:50 నిష్పత్తిలో వాడుకోవాలని చెప్పాం. ఏపీ పోతిరెడ్డి పాటు నుంచి ఎక్కువ నీరు వాడుకొందని ఫిర్యాదు చేశాం. సెప్టెంబర్ 4వ తేదీన తాగునీటి అవసరాలపై మాత్రమే చర్చ ఉంటుంది. భవిష్యత్‌లో ప్రవాహాలు వస్తే తదుపరి ఆలోచిస్తాం."

**సెప్టెంబర్ 4న మరోసారి భేటీ**

తొలుత ఈ నెల 13న సమావేశం అయ్యేందుకు తేదీని ఖరారు చేశారు. తర్వాత 17కు వాయిదా పడింది. ఆ సమయంలో ఏపీ అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో మరోసారి వాయిదా పడింది. దీంతో నేడు ఈ భేటీని నిర్వహించారు. శ్రీశైలం, సాగర్ జలాశయాల్లో నీటి నిల్వలు, రెండు రాష్ట్రాల అవసరాలపై చర్చించారు. తాగునీటి కోసం చెరి సగం వాడుకోవాలని సమావేశంలో ప్రస్తావించింది. అయితే ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా సెప్టెంబర్? 4న మరోసారి భేటీ కావాలని నిర్ణయించారు.

## భవిష్యత్తులో పాప్‌కార్న్ అంటే గుర్తొచ్చేది ముసునూరే

-మొదటిపేజీ తరువాయి

విషయం కాదని అభిప్రాయం వ్యక్తం చేశారు. రోజుకు 29 టన్నుల సామర్థ్యంతో పనిచేసే ఈ ప్రాసెసింగ్ కేంద్రం ఆసియాలోనే అతిపెద్దదని, 69 శాతం మార్కెట్ వాటా సాధించడం గర్వకారణమన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్‌కు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యమంత్రి సూచించారు. "మన ఉత్పత్తులు ప్రపంచానికి ఎగుమతి చేసే రోజు దగ్గర్లోనే ఉంది. అంతర్జాతీయ మార్కెట్‌కు తీసుకెళ్లే వస్తువు విలువ చాలా రెట్లు పెరుగుతుంది. ఫుడ్ ప్రాసెసింగ్‌కు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి. స్వదేశీ విధానంతో స్వయం సమృద్ధి సాధించాలి. మన ఉత్పత్తులు ప్రపంచానికి ఎగుమతి చేసే రోజు దగ్గర్లోనే ఉంది. అంతర్జాతీయ మార్కెట్‌కు తీసుకెళ్లే వస్తువు విలువ చాలా రెట్లు పెరుగుతుంది. ఫుడ్ ప్రాసెసింగ్‌కు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి"

**రైతు ప్రగతిని ప్రపంచానికి పరిచయం చేస్తున్నాం**

ఉపరాష్ట్రపతి సీ.పీ రాధాకృష్ణన్ మాట్లాడుతూ రైతులే దేశానికి వెన్నెముక అని అన్నారు. కాలానికి అనుగుణంగా పంటలు పండిస్తూ దేశానికి అన్నం పెట్టేది రైతేనని కొనియాడారు. విత్తనం నుంచి పంట కోత వరకు సాగే వ్యవసాయ చక్రం ఆధారంగానే మన పండుగలు ఏర్పడ్డాయని చెప్పారు. దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో వివిధ కాలాల్లో పంటల పండుగలు జరుపుకోవడం భారత వ్యవసాయ సంస్కృతికి నిదర్శనమన్నారు.

దేశంలోని శ్రామిక శక్తిలో 46.1 శాతం మందికి వ్యవసాయ రంగమే ఉపాధి కల్పిస్తోందని, దాదాపు 55 శాతం జనాభాకు జీవనాధారంగా వ్యవసాయం కొనసాగుతోందని ఉపరాష్ట్రపతి పేర్కొన్నారు. రైతులు సాధించిన ప్రగతిని ప్రపంచానికి పరిచయం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.

# ఫారెస్ట్ నర్సరీలో రైతులకు పండ్ల, సహజ మొక్కల పంపిణీ

**బుట్టాయిగూడెం, ఆగస్టు 24 ( మీ వార్త విలేఖరి ):** ఐటీసీ బంగారు భవిష్యత్ వారి సహకారంతో, సొసైటీ ఫర్ సంపూర్ణ గ్రామ స్వరాజ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బుట్టాయిగూడెం ఫారెస్ట్ నర్సరీలో రైతులకు పండ్ల మొక్కలు మరియు సహజ మొక్కలను ఉచితంగా పంపిణీ చేశారు. చింతూరు, కూనవరం, వీఆర్‌పురం, ఎటపాక మండలాలకు చెందిన రైతులకు మొక్కలను అందజేశారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ మూర్తి మాట్లాడుతూ, ఐటీసీ బంగారు భవిష్యత్ సహకారంతో రైతులకు అందిస్తున్న పండ్ల మొక్కలను ప్రతి రైతు బాధ్యతగా సంరక్షించి, అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. పండ్ల మొక్కల పెంపకం ద్వారా భవిష్యత్తులో రైతులకు అదనపు ఆదాయం లభించే అవకాశం ఉందని తెలిపారు. రైతులకు ఈ అవకాశం కల్పిస్తున్న ఐటీసీ సంస్థను ఆయన అభినందించారు.ఐటీసీ బంగారు భవిష్యత్ ప్రోగ్రాం





ఎగ్జిక్యూటివ్ గీతా ప్రవళిక మాట్లాడుతూ, రైతులు తమ సాధారణ వ్యవసాయంతో పాటు పండ్ల మొక్కలను పెంచుకోవడం ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చని తెలిపారు. రైతుల ఆర్థికాభివృద్ధికి తోడ్పడాలనే ఉద్దేశంతో పండ్ల మొక్కలు, సహజ మొక్కలను పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పంపిణీ చేసిన ప్రతి మొక్కను సంరక్షించి, మంచి ఫలితాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ మూర్తి గారు, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ బుచ్చిరాజు గారు మరియు అటవీ శాఖ సిబ్బంది, గొమ్ముకొత్త గూడెం ఎంపీటీసీ పాయం దేవి గారు, ఐటీసీ బంగారు భవిష్యత్ ప్రోగ్రాం ఎగ్జిక్యూటివ్ గీతా ప్రవళిక గారు, సొసైటీ ఫర్ సంపూర్ణ గ్రామ స్వరాజ్ ప్రాజెక్టు ఆఫీసర్ సతీష్, ప్రాజెక్టు కోఆర్డినేటర్ గణేష్, కమ్యూనిటీ ఆర్గనైజర్లు రజాక్, నాగేశ్వరరావు, రాము, సురేష్, వీరబాబు తదితరులు, రైతులు పాల్గొన్నారు.

# ఏఈ నూకరాజు కుటుంబానికి న్యాయం చేయాలి

**సాదిక్ ఖాన్ పై కఠిన చర్యలు తీసుకోవాలి**

**రాష్ట్ర డీజీపీ, హోంమంత్రి స్పందించాలి: బీజేపీ నేతలు అడబాల, కబర్ది, నల్లా పవన్**

**అమలాపురం, మీ వార్త ప్రతినిధి, ఆగస్టు, 24**
ఏఈ నూకరాజు కుటుంబం ఆత్మహత్య ఘటనపై సమగ్ర దర్యాప్తు నిర్వహించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని భారతీయ జనతా పార్టీ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షుడు అడబాల సత్యనారాయణ, రాష్ట్ర మీడియా ప్రతినిధి ఉన్నమట్ల కబర్ది, రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లా పవన్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు బీజేపీ నేతలతో కలిసి అమలాపురం జిల్లా ఎస్పీ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఘటనకు సంబంధించి వంచన, మోసం, బెదిరింపులు తదితర అంశాలపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. పోలీసులు ఇటువంటి కేసులను కేవలం ప్రేమ, ఆర్థిక వ్యవహారాల కోణంలో మాత్రమే చూడటం వల్ల బాధితులు పోలీస్ స్టేషన్లకు వెళ్లేందుకు వెనుకాడుతున్నారని ఆయన అన్నారు. ఫిర్యాదుల సమయంలో బాధితుల వ్యక్తిగత విషయాలపై ప్రశ్నించడం, కేసులు నమోదు చేయకుండా కౌన్సెలింగ్ పేరుతో పంపించడం వంటి చర్యల వల్ల బాధితులకు న్యాయం జరగడం లేదని పేర్కొన్నారు. రాష్ట్రంలో మహిళలు, బాలికల భద్రతకు మరింత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. యువతులు, మహిళలను లక్ష్యంగా చేసుకుని మోసాలకు పాల్పడుతున్న



ఘటనలపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఇటువంటి ఘటనలకు సంబంధించి సామాజిక మాధ్యమాలు, విద్యా సంస్థలు, శిక్షణా కేంద్రాలు, జిమ్‌లు, జుంబా డాన్స్ సెంటర్లు, సెలూన్లు, బ్యూటీ పార్లర్లు, కార్పొరేట్ కార్యాలయాలు తదితర ప్రాంతాల్లో జరుగుతున్న వ్యవహారాలపై కూడా పోలీసులు నిఘా పెట్టాలని అన్నారు. ఏఈ నూకరాజు కుటుంబానికి సంబంధించిన ఘటన చాలా తీవ్రమైనదని, విచారణలో వెలుగులోకి వచ్చే ప్రతి అంశాన్ని పోలీసులు నిష్పక్షపాతంగా పరిశీలించాలని అడబాల సత్యనారాయణ, నల్లా పవన్ కోరారు. బాధిత కుటుంబ సభ్యుల నుంచి లభించిన సమాచారాన్ని ఆధారంగా చేసుకుని ఘటనకు దారితీసిన పరిస్థితులు, ఆర్థిక లావాదేవీలు, బెదిరింపులు, ఆస్తులకు సంబంధించిన వ్యవహారాలు తదితర అంశాలపై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేయాలని అన్నారు. ఈ ఘటనకు సంబంధించి ఆరోపణలు ఎదుర్కొంటున్న సాదిక్ ఖాన్‌పై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని, కేసులోని అన్ని కోణాలను దర్యాప్తు సంస్థలు పరిశీలించాలని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా ఇటువంటి ఘటనలపై నమోదైన ఫిర్యాదులు ఎన్ని, ఎన్ని కేసుల్లో ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి, ఇప్పటివరకు తీసుకున్న చర్యలు ఏమిటి అనే వివరాలను ప్రభుత్వం ప్రజలకు వెల్లడించాలని కోరారు. రాష్ట్ర డీజీపీ, హోంశాఖ మంత్రి ఈ ఘటనపై స్పందించి సమగ్ర దర్యాప్తుకు ఆదేశించాలని, బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి, జనతా వారధి కన్వీనర్ చీకరమెల్లి శ్రీనివాసరావు, జిల్లా కార్యాలయ కార్యదర్శి డీవీఎస్ రాజు, జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి రమా వర్మ, పట్టణ అధ్యక్షులు అయ్యల భాషా, జిల్లా మహిళా మోర్చా ప్రధాన ప్రధాన కార్యదర్శి కొండేటి జయలక్ష్మి, మైనార్టీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మొహబూబా, జిల్లా కార్యవర్గ సభ్యులు కుడుపూడి చంద్రశేఖర్, బొచ్చు ప్రభాకర్, దాకే వెంకట్రావు, రావూరి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సంధ్యారాణి అరకు పర్యటన.

**అభివృద్ధి పనుల ప్రారంభం,**

**సీఎం పర్యటన ఏర్పాట్ల సమీక్ష.**

**అనంతగిరి/అరకు వ్యాలీ ఆగస్టు 24 ( మీ వార్త )**
అల్లూరి జిల్లా అరకు నియోజకవర్గంలో గిరిజన సంక్షేమ,మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి విస్తృతంగా పర్యటించారు.ఈ పర్యటనలో భాగంగా ఆమె పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడంతో పాటు,త్వరలో జరగనున్న ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను అధికారులతో కలిసి సమీక్షించారు.

**రూ. 35 లక్షలతో ప్రసూతి నిరీక్షణ కేంద్రం ప్రారంభం**

మండలంలోని సుంకరిమెట్ట గ్రామంలో రూ.35 లక్షల ఐటీడీఏ నిధులతో నిర్మించిన ప్రసూతి నిరీక్షణ కేంద్రం ను మంత్రి ప్రారంభించారు. మారుమూల ప్రాంతాల గర్భిణీలకు ప్రసవానికి వారం రోజుల ముందే సురక్షిత వసతి,మౌలిక సదుపాయాలు అందించడమే దీని లక్ష్యమని, గిరిజన ప్రాంతాల్లో వైద్య సేవలను మరింత విస్తరిస్తామని మంత్రి తెలిపారు.

**రూ. 79 లక్షలతో నిర్మించిన రహదారి ప్రారంభం:**

అనంతరం లోతేరు పంచాయతీ బొరాకలవలస గ్రామంలో రూ.79 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన రహదారిని మంత్రి సంధ్యారాణి





ప్రారంభించారు.228 మంది జనాభా కలిగిన ఈ గ్రామానికి రోడ్డు వసతి కలగడం ద్వారా విద్య,వైద్యం,వ్యవసాయ అవసరాలకు రవాణా సులువవుతుందని,గిరిజన ప్రాంతాల మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆమె పేర్కొన్నారు.

**ఆగస్టు 29న సీఎం చంద్రబాబు పర్యటన -- ఏర్పాట్ల పరిశీలన:**

ఆగస్టు 29న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరకు రానున్న నేపథ్యంలో హెలిప్యాడ్, సభా స్థలి మరియు గన్నెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లను మంత్రి సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు.అనంతరం హరిత రిసార్ట్స్‌లో జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సీఎం పర్యటనకు వచ్చే ప్రజలకు భద్రత,పార్కింగ్, తాగునీరు వంటి వసతుల్లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి పర్యటనను విజయవంతం చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ టి. నిశాంతి,జాయింట్ కలెక్టర్ తిరుమాణి శ్రీపూజ, ఐటీడీఏ పీవో ఆదిత్య వర్మ,టీడీపీ జిల్లా ఇన్‌చార్జి గిడ్డి ఈశ్వరి,వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు గంగులయ్య,కె.శ్రవణ్ కుమార్,దొన్ను దొర,జీసీసీ డైరెక్టర్ బి.నాగరాజు మరియు ఇతర అధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అమరావతి ఛాంపియన్షిప్‌లో ఏలూరు జిల్లా క్రీడాకారులకు అభినందనలు :-

**రాష్ట్ర క్రీడా ప్రాధికార డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి**

**పోలవరం మీ వార్త ఆగష్టు 24** అమరావతి ఛాంపియన్షిప్ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలో ఏలూరు జిల్లా నుంచి వాలీబాల్ బాలబాలికల జట్లు పాల్గొనడం అభినందనీయమని రాష్ట్ర స్పోర్ట్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి అన్నారు. రాష్ట్ర స్థాయి వేదికపై ఏలూరు జిల్లా క్రీడాకారులు తమ ప్రతిభను ప్రదర్శిస్తూ, క్రీడా స్ఫూర్తితో పోటీల్లో పాల్గొనడం ఎంతో సంతోషకరమన్నారు. గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ, క్రమశిక్షణ, పట్టుదల, సమిష్టి కృషితో ముందుకు సాగాలని సూచించారు. క్రీడలు యువతలో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఏలూరు జిల్లా వాలీబాల్ బాలబాలికల జట్లు భవిష్యత్తులో మరిన్ని రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రీడాకారులకు, కోచ్‌లకు, తల్లిదండ్రులకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తూ, వారి భవిష్యత్ విజయాలకు శుభాకాంక్షలు తెలిపారు. జగదీశ్వరితో పాటు డైరెక్టర్ శ్రీ రమణ శ్రీమతి రజని పాల్గొన్నారు...




## రెండేళ్ల నమ్మకం -- అభివృద్ధి సంక్షేమంపై టీడీపీ డోర్ టు డోర్ కార్యక్రమం



**రాజోలు 24 ఆగస్టు (మీ వార్త విలేఖరి ఐ రవి).** సోంపల్లి గ్రామంలో "రెండేళ్ల నమ్మకం -- అభివృద్ధి సంక్షేమం" కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన తెలుగుదేశం పార్టీ డోర్ టు డోర్ కార్యక్రమానికి రాష్ట్ర టీడీపీ అధికార ప్రతినిధి, రాజోలు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ శ్రీమతి గొల్లపల్లి అమూల్య గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె పలు ఇళ్లను సందర్శించి, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు అందుతున్న ప్రయోజనాలను తెలియజేస్తూ, తెలుగుదేశం పార్టీకి ప్రజల నుంచి లభిస్తున్న ఆదరణకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీ భూపతిరాజు ఈశ్వరరాజు వర్మ (సాయిబాబు రాజు) గారు, రాజోలు మండల పార్టీ అధ్యక్షులు అనుచూరి పురుషోత్తం గారు, వైస్ ఎంపీపీ పొలమూరు శాంబాబు గారు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు శ్రీ లంకే శ్రీనివాసరావు గారు, గ్రామ కమిటీ అధ్యక్షులు గాడి పాపయ్య గారు తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మట్టిలో మాణిక్యాలను వెలికితీసే కార్యక్రమం..

**అమరావతి ఛాంపియన్ షిప్**

**క్రీడ ప్రాధికార చైర్మన్ అనిమిని రవి నాయుడు**

**ఏపీ స్పోర్ట్స్ ఆధారిటి డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి**

**పోలవరం మీ వార్త ఆగష్టు 24**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా నిర్వహిస్తున్న అమరావతి ఛాంపియన్షిప్ ఛాంపియన్షిప్ రాష్ట్రస్థాయి క్రీడా పోటీలలో పోటీలు నేడు తిరుపతి పట్టణంలో రాష్ట్ర క్రీడ ప్రాధికార చైర్మన్ రవి నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించబడింది. ఈ వేదికలో లిరాష్ట్ర క్రీడా ప్రాధికార డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి పాలుపంచుకున్నారు. అమరావతి ఛాంపియన్షిప్ రాష్ట్ర స్థాయి క్రీడ పోటీలు ఎస్వీ యూనివర్సిటీ స్టేడియం లో హట్టహాసంగా జరిగిన అమరావతి ఛాంపియన్షిప్ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర హోం మంత్రి వర్యులు వంగలపూడి అనిత రెవెన్యూ శాఖ మంత్రి వర్యులు అనగాని సత్యప్రసాద్ రోడ్డు రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి వర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి శాసన సభ సభ్యులు, శాసన మండలి సభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థాన సభ్యులు, రాష్ట్ర క్రీడ ప్రాదికార డైరెక్టర్లు, 26 జిల్లా డి ఎస్డి ఓ ,పీడీ ,పి ఈ టీ ఎస్ 10000 వేల మంది క్రీడాకారులు పాల్గొన్నారు.




## ప్రజా పరిషత్ జనరల్ బాడీ సమావేశంలో పాల్గొన్న - ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ





**పి. గన్నవరం, ఆగస్టు 24 ( మీ వార్త ప్రతినిధి ):** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన జనరల్ బాడీ సమావేశంలో శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో ఎంపీటీసీ సభ్యుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. జనరల్ బాడీ సమావేశం ప్రస్తుత ఎంపీటీసీ సభ్యులకు చివరి సమావేశం కానుందని ఎమ్మెల్యే తెలిపారు. తమ పదవీకాలంలో ప్రజలకు సేవలందించిన ఎంపీటీసీ సభ్యులను అభినందిస్తూ, భవిష్యత్తులో కూడా ప్రజా సేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. మండలంలోని గ్రామాల్లో నెలకొన్న సమస్యలు, అభివృద్ధి పనులు, ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై సమావేశంలో చర్చించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు మరింత బాధ్యతతో పనిచేయాలని అయన సూచించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ తరఫున ఎంపీటీసీ సభ్యులు ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ ని ఘనంగా సత్కరించారు. అదే విధంగా ఎమ్మెల్యే కూడా ఎంపీటీసీ సభ్యులను సత్కరించి, వారి సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డైరెక్టర్లు, ఏఎంసీ చైర్మన్లు, డైరెక్టర్లు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు,ఎంపీపీ , ఎంపీటీసీ సభ్యులు, ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.ల

## వాలసి పాఠశాల ప్రహరీ గోడ పనులు పూర్తి చేయాలి.



అనంతగిరి,ఆగస్టు 24 ( మీ వార్త ) అల్లూరి జిల్లా అనంతగిరి మండలం వాలసి ఎంపి యూ పి పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణం పదేళ్లుగా అసంపూర్తిగా ఉండడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.1 నుండి 8వ తరగతి వరకు 108 మంది గిరిజన విద్యార్థులు చదువుతున్న ఈ పాఠశాల భవనాలు రోడ్డుకు ఇరువైపులా ఉన్నాయి.రక్షణ గోడ లేకపోవడంతో విరామ సమయాల్లో పిల్లలు రోడ్డుపైకి వచ్చి ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు.ఉపాధి హామీ సమగ్ర శిక్షా నిధులు కలిపి రూ.14.20 లక్షలు కేటాయించినప్పటికీ,కాంట్రాక్టర్లు కేవలం పునాదులతోనే పనులు నిలిపివేశారు. అధికారులు,కాంట్రాక్టర్లు కుమ్మక్కై నిధులు దుర్వినియోగం చేశారని పాఠశాల విద్యా కమిటీ చైర్మన్, గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.అల్లూరి జిల్లా కలెక్టర్ స్పందించి దీనిపై సమగ్ర విచారణ జరిపించాలని,వెంటనే ప్రహరీ గోడ నిర్మాణం పూర్తి చేయాలని డిమాండ్ చేస్తున్నారు.లేనిపక్షంలో ప్రమాదాలకు అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.

## నాణ్యతలేని రొంపల్లి తారు రోడ్డు..ఆరు నెలలకే గుంతలు.

గుత్తేదారులపై గ్రామస్తుల ఆగ్రహం.




**అనంతగిరి,ఆగస్టు 24 ( మీ వార్త )** అల్లూరి జిల్లా అనంతగిరి మండలం రొంపల్లి పంచాయతీ పరిధిలో వేసిన తారు రోడ్డు నాణ్యత లేకపోవడంతో ఆరు నెలల్లోనే గుంతలమయంగా మారిందని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.గుర్ల నుండి సొట్టేడివలస గ్రామం వరకు ఇటీవల వేసిన తారు రోడ్డు పూర్తిగా దెబ్బతినిగుంతలు ఏర్పాడి చెరువులా మారడంతో వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.దీని గల కారణం సంబంధిత అధికారులు పర్యవేక్షణ లేకపోవడమే నాసిరకం పనులు చేశారని పంచాయతీ ప్రజలు ఆరోపిస్తున్నారు.దీనికి ప్రధాన కారణం క్వాలిటీ కంట్రోల్ అధికారులు,గుత్తేదారులు కుమ్మక్కై ఇష్టారాజ్యంగా రోడ్డు పనులు చేయడం వల్లే రోడ్డు పాడైందని గ్రామస్తుల నుండి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.నాణ్యతను పరిశీలించకుండా బిల్లులు చేసుకున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఈ రోడ్డును పునరుద్ధరించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.లేనిపక్షంలో జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరిస్తున్నారు.

## మారికవలస గిరిజన పాఠశాలను రద్దు చేయవద్దు.

ఎమ్మెల్సీ డా.కుంభా రవిబాబు డిమాండ్.



**అనంతగిరి/విశాఖపట్నం,ఆగస్టు 24 ( మీ వార్త )** విశాఖపట్నంలోని మారికవలస ఏపీటీడబ్ల్యూఆర్ గిరిజన బాలుర (ఈఎమ్) పాఠశాలను రద్దు చేసే ప్రయత్నాలను కూటమి ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ డాక్టర్ కుంభా రవిబాబు డిమాండ్ చేశారు.మారికవలస పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన పేరెంట్స్ కమిటీ అత్యవసర సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఉత్తరాంధ్రలోని మారుమూల ఏజెన్సీ ప్రాంతాల నుంచి వచ్చి ఇక్కడ చదువుకుంటున్న 480 మంది గిరిజన విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటం ఆడవద్దని ఆయన హెచ్చరించారు.విద్యార్థులకు బలవంతంగా టీసీలు ఇచ్చి పంపించే ప్రయత్నాలను తీవ్రంగా ఖండించారు. 5వ తరగతి నుంచి 10వ తరగతి చదువుతున్న పిల్లలను, ముఖ్యంగా బోర్డు పరీక్షలు రాయబోయే 10వ తరగతి విద్యార్థులను విద్యా సంవత్సరం మధ్యలో వేరే పాఠశాలలకు తరలిస్తే వారి చదువు పూర్తిగా దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు.అక్కడ 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్' ఏర్పాటు చేయాలనే ప్రభుత్వ ఆలోచనను తాము వ్యతిరేకించడం లేదని ఎమ్మెల్సీ స్పష్టం చేశారు.అయితే,దాని కోసం నడుస్తున్న పాఠశాలను మూసివేయడం సరికాదని, ప్రత్యామ్నాయంగా వేపగుంటలోని ఖాళీగా ఉన్న యూత్ ట్రైనింగ్ సెంటర్‌ను లేదా ఇతర ప్రభుత్వ భవనాలను ఉపయోగించుకోవాలని సూచించారు.ఈ గిరిజన పాఠశాల సమస్యపై తాను ఇప్పటికే ట్రైబల్ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రటరీతో పాటు పలువురు ఉన్నతాధికారులతో చర్చించినట్లు కుంభా రవిబాబు తెలిపారు.విద్యార్థుల విద్యా హక్కులను,పాఠశాలను కాపాడుకునేందుకు తల్లిదండ్రులు,గిరిజన సంఘాలతో కలిసి పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని భరోసానిచ్చారు. అలాగే,పాఠశాల వద్ద గిరిజన విద్యార్థులను భయాందోళనలకు గురిచేసేలా వ్యవహరించవద్దని పోలీసులకు విజ్ఞప్తి చేశారు.

## ఆశ్రమ హాస్పిటల్ ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంప్.. పోలవరం ఎమ్మెల్యే బాలరాజు..







**జీలుగుమిల్లి. (మీ వార్త ప్రతినిధి)** ఆశ్రమ హాస్పిటల్, ఏలూరు వారి ఆధ్వర్యంలో మంగళవారం జీలుగుమిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ)లో మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించనున్నట్లు పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ
ఈ వైద్య శిబిరం ప్రధాన ఉద్దేశం స్త్రీలలో సంభవించే గర్భకోశ సంబంధిత వ్యాధులు, గర్భాశయ క్యాన్సర్ మరియు రొమ్ము క్యాన్సర్ (బ్రెస్ట్ క్యాన్సర్) వంటి వ్యాధులను ప్రాథమిక దశలోనే గుర్తించి, సకాలంలో నివారణ చర్యలు చేపట్టడం. ఇందులో భాగంగా మహిళలకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. దీర్ఘకాలికంగా గర్భకోశ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న మహిళలను నిపుణులైన వైద్యులు పరీక్షించి, అవసరమైన వారికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ వైద్య శిబిరానికి గైనకాలజీ మరియు రేడియాలజీ విభాగాలకు చెందిన నిపుణులైన వైద్యులు హాజరై సేవలందిస్తున్నామని అన్నారు. . , మహిళల ఆరోగ్య పరిరక్షణకు ఈ వైద్య శిబిరం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. జీలుగుమిల్లి మండలంలోని ప్రజలందరూ ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, అవసరమైన వైద్య పరీక్షలు చేయించుకోవాలని కోరారు. మెగా మెడికల్ క్యాంప్‌ను విజయవంతం చేయడంలో ప్రజలు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.. ఈ కార్యక్రమంలో డాక్టర్ మణికంఠేశ్వరన్. హెల్త్ అసిస్టెంట్ కూరం ప్రసాద్ సిబ్బంది పాల్గొన్నారు. .

## ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలి



**జంగారెడ్డిగూడెం, ఆగస్టు 24 ( మీ వార్త ప్రతినిధి ):** ఏడాదికి 200 రోజులు పనిదినాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ తహసీల్దార్ కార్యాలయం వద్ద బీకేఎంయూ, సీపీఐ ఆధ్వర్యంలో నిరసన ధర్నా నిర్వహించారు. ?ఉపాధి హామీ కూలీలకు రోజువారీ కూలి రూ. 600 ఇవ్వాలని, వర్షాభావం వల్ల పనులు లేని కూలీలకు రూ. 10,000 కరువు పెన్షన్ అందించాలని డిమాండ్ చేశారు. ? ఉపాధి హామీ చట్ట పరిరక్షణ కోరుతూ సెప్టెంబర్ 1న ఢిల్లీ రాంలీలా మైదానంలో నిర్వహించే మహాధర్నాను చేయాలని సిపిఐ , బీకేఎంయూ నాయకుల పిలుపునిచ్చారు. తాడువాయి గ్రామంలో భూదాన యజ్ఞ భూములను, పేరంపేటలో అసైన్డ్ భూములను పేదలకు అప్పగించాలని, కేతవరంలో మిగులు భూములను స్వాధీనపరచాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎన్నికల హామీల ప్రకారం పేదలకు ఇంటి స్థలాలు, ఇళ్ల నిర్మాణానికి ఆర్థిక సాయం అందించాలని, 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు ఆర్థిక భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు.

## పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితా విడుదల



**పోలవరం మీ వార్త ఆగస్టు 24**పోలవరం మండల రెవెన్యూ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయాల్లో పంచాయతీల వారీగా పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితాలను అందుబాటులో ఉంచామని ఎంపీడీవో మణికుమారి మండల తాసిల్దార్ సాయిరాజు అన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ...పోలింగ్ కేంద్రాల జాబితాపై అభ్యంతరాలు ఉంటే ఈనెల 26వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా తెలియజేయాలని అధికారులు సూచించారు.అందిన అభ్యంతరాలను పరిశీలించి అవసరమైన మార్పులు, చేర్పులు చేపట్టనున్నట్లు తెలిపారు.అనంతరం ఈనెల 31వ తేదీన పోలింగ్ కేంద్రాల తుది జాబితాను వెల్లడించనున్నట్లు ఎంపీడీవో మణికుమారి తెలిపారు. పంచాయతీల వారీగా ఓటర్లు, రాజకీయ పార్టీల ప్రతినిధులు జాబితాలను పరిశీలించాలని కోరారు. పోలింగ్ కేంద్రాలపై అభ్యంతరాలు ఉన్నవారు గడువులోగా అధికారులకు తెలియజేయాలని సూచించారు. తుది జాబితా ప్రకటించే ముందు అన్ని అభ్యంతరాలను నిబంధనల ప్రకారం పరిశీలించనున్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రక్రియలో మండల రెవెన్యూ, మండల పరిషత్ అధికారులు సమన్వయంతో చర్యలు చేపడుతున్నారు.ఎంపీడీవో మణికుమారి, మండల తహసీల్దార్ సాయిరాజు పర్యవేక్షణలో పోలింగ్ కేంద్రాల ప్రక్రియ కొనసాగుతోంది. గడువులోగా అభ్యంతరాలు తెలియజేసి పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితా పరిశీలించాలని అధికారులు కోరారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి షఫీని సన్మానించిన తల్లాడ జర్నలిస్టులు..



**తల్లాడ మీ వార్త ప్రతినిధి**..24.8.2026 ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ అభ్యర్థి షేక్. షఫీని తల్లాడ జర్నలిస్టులు సోమవారం సన్మానించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా ఖమ్మం జిల్లాలో ఆయన విస్తృతంగా ప్రచారం చేపడుతూ పర్యటిస్తున్నారు. ఈ నేపథ్యంలో తల్లాడకు వచ్చిన ఆయనను తల్లాడ పాత్రికేయులు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. సన్మానించిన వారిలో సీనియర్ జర్నలిస్టులు ఎండి బహదూర్, గుడిపల్లి నారాయణ, షేక్ మేహరాజ్, మేడి యాకోబు తదితరులు ఉన్నారు.

## అనంతగిరిలో ఓపెన్ టెన్త్ అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభం.

ప్రధానోపాధ్యాయురాలు మంగమ్మ.



**అనంతగిరి,ఆగస్టు 24 ( మీ వార్త )** అనివార్య కారణాల వల్ల చదువు మధ్యలో ఆపేసిన వారికి ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం(ఎ పి ఓ ఎస్ ఎస్) సువర్ణావకాశం కల్పిస్తోంది.అనంతగిరి మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాల-2 నందు 10వ తరగతి (ఓఎస్ఎస్సి) అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంగమ్మ ఒక ప్రకటనలో తెలిపారు.15 సంవత్సరాల వయస్సు పైబడి,పదో తరగతి వరకు చదువుకోలేకపోయిన వారు ఈ దూర విద్యా విధానం ద్వారా టెన్త్ మరియు ఇంటర్మీడియట్ పూర్తి చేయవచ్చని ఆమె పేర్కొన్నారు.అనంతగిరి మండలం పరిధిలోని ఆసక్తి గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అడ్మిషన్లు పొందగోరు విద్యార్థులు పాఠశాల ప్రధానోపాధ్యాయుల కార్యాలయాన్ని సంప్రదించి, కోర్సులో చేరవచ్చని సూచించారు.పూర్తి వివరాల కొరకు కింది ఫోన్ నెంబర్లలో సంప్రదించాల్సిందిగా కోరారు:6305971317949282295594910204119493681039.

## కేసీఆర్!: రాహుల్ రామకృష్ణ పోస్ట్ వైరల్

**హైదరాబాద్ :** టాలీవుడ్ విలక్షణ నటుడు రాహుల్ రామకృష్ణ ఎక్స్ వేదికగా చేసిన ఒక పోస్ట్ వైరల్ అవుతోంది. తన రాజకీయ, సామాజిక అభిప్రాయాలను కుండబద్దలు కొట్టినట్లు బయటపెట్టే రాహుల్... తాజాగా "చితి చివరిదాక... కేసీఆర్!" అని పోస్ట్ చేయడంతో ఈ వ్యవహారం రాజకీయంగా, సినీ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది.పోస్ట్ ఏ సందర్భాన్ని పురస్కరించుకుని చేశారనే దానిపై స్పష్టత లేనప్పటికీ, సామాజిక మాధ్యమాల్లో దీనిపై నెటిజన్లు భిన్నంగా స్పందిస్తున్నారు. బీఆర్ఎస్ మద్దతుదారులు, కేసీఆర్ అభిమానులు ఈ పోస్టును రీట్వీట్ చేస్తూ మద్దతు తెలుపుతుండగా, మరికొందరు నెటిజన్లు అతడిపై వైఖరిపై విమర్శలు గుప్పిస్తున్నారు.రాహుల్ రామకృష్ణ రాజకీయ అంశాలపై స్పందించడం ఇదే మొదటిసారి కాదు. గతంలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలతో జనసైనికుల నుంచి తీవ్ర స్థాయిలో ట్రోలింగ్ ఎదుర్కొన్నాడు. అలాగే గతంలో తెలంగాణలోని తాజా రాజకీయ పరిస్థితులపై కేసీఆర్, కేటీఆర్‌లను ట్యాగ్ చేస్తూ చేసిన పలు ట్వీట్లు కూడా తీవ్ర సంచలనం

## సబ్ ప్లాన్ చట్టాన్ని సక్రమంగా అమలు చేయాలని కలెక్టరేట్ వద్ద - ధర్నా.




**రాజోలు ఆగస్టు 24(మీ వార్త విలేఖరి ఐ రవి).** ఎస్ సి, ఎస్ టి ఎట్రాసిటీ సిటీ చట్టాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలని,దళితులు, ఆదివాసులు, క్రైస్తవులు, మైనారిటీలపై దాడులను అరికట్టాలని, ఎస్ సి, ఎస్ టి సబ్ ప్లాన్ నిధులను వారికే వినియోగించాలని, ఎస్ సి పేటల్లో సి సి రోడ్లు నిర్మించాలని,రాజోలు ఎస్ సి హాస్టల్ ను వెంటనే నిర్మించాలని,సఖినేటిపల్లి మండలం అంతర్వేదిపాలెం నెహ్రూ రాజ కాలనీ లో కమ్యూనిటీ భవనం నిర్మించాలని,పేరుకుపోయిన ఎస్ సి, ఎస్ ఎస్టీ అత్యాచార కేసులను సత్వరమే విచారించాలని తదితర డిమాండ్లు పరిష్కరించాలని ఈ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద దళిత హక్కుల పోరాట సమితి (ఐన్యూూ )ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.అనంతరం కలెక్టర్ గార్కి వినతిపత్రం సమర్పించారు.డి. హీచ్. పి.ఎస్ జిల్లా గౌరవాధ్యక్షుడు దేవ. రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ధర్నాలో డిహెచ్ పి ఎస్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ గండి. రవికుమార్, జిల్లా నాయకులు కె. రామకృష్ణ,దేవ. సురేష్ బాబు, శీలం. వెంకటేష్, పుల్లెల. ఆనంద్, వై. వెంకట్, నల్లి.మోహన్, వనచర్ల. విజయకుమార్,డి. రమేష్, జవదల. సురేష్, బూసి. మధు,డి. దాసు, తోటే. రాంబాబు, బూసి. కుమార్ రత్నం, కాట్రూ. మహంతి, చింతా. జేసుదాసు, బూసి. కుమార స్వామీ, విన్సెంట్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛందంగా రహదారి, వంతెన, స్మశానవాటిక పునరుద్ధరణ

కీర్తిశేషులు బాచినేని శ్రీదేవి జ్ఞాపకార్థం సొంత నిధులతో
పనులు చేపట్టిన టీడీపీ నేత బాచినేని మల్లేశ్వరరావు
హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు



**ఎటపాక, ఆగస్టు 24 (మీ వార్తా ప్రతినిధి):**ప్రజా సమస్యల పరిష్కారంలో తక్షణమే స్పందిస్తూ ప్రజాసేవలో ముందుంటూ టీడీపీ నాయకుడు బాచినేని మల్లేశ్వరరావు ఆదర్శంగా నిలిచారు. పోలవరం జిల్లా ఎటపాక మండలం త్రిపురపెంటవీడు గ్రామం నుంచి గొల్లగూడెం వెళ్లే ప్రధాన రహదారిలోని ఊర చెరువు వద్ద ఉన్న వంతెన ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తీవ్రంగా దెబ్బతిని కొట్టుకుపోవడంతో రాకపోకలు స్తంభించిపోయాయి. దీంతో గ్రామస్తులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సమస్యను గుర్తించిన తెలుగుదేశం పార్టీ యూనిట్ ఇన్‌ఛార్జ్ బాచినేని మల్లేశ్వరరావు వెంటనే స్పందించారు. గ్రామ మాజీ ఎంపీటీసీ కీర్తిశేషులు బాచినేని శ్రీదేవి జ్ఞాపకార్థం తన సొంత నిధులతో రహదారి, వంతెన మరమ్మతు పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టి పూర్తి చేయించారు. దీంతో రాకపోకలు తిరిగి పునరుద్ధరించడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా సమీపంలోని ఎస్సీ కమ్యూనిటీ స్మశానవాటికలో పిచ్చిమొక్కలు, ముళ్లకంపలు, భారీ పొదలు పరీతంగా పెరిగిపోవడంతో దహన సంస్కారాలు నిర్వహించేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థానికులు మల్లేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై కూడా ఆయన వెంటనే స్పందించి సొంత ఖర్చులతో జేసీబీ యంత్రాన్ని రప్పించి స్మశానవాటిక ప్రాంగణాన్ని పూర్తిగా శుభ్రం చేయించారు. ప్రజల ఇబ్బందులను గుర్తించి తక్షణమే స్పందించి పరిష్కారం చూపిన బాచినేని మల్లేశ్వరరావుకు గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు దుద్దుకూరి సతీష్‌తో పాటు పలువురు గ్రామ పెద్దలు, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం నిరసన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కార్యదర్శి చెల్పూరి విష్ణుమాచారి...



**చిగురుమామిడి ఆగస్టు 24 (మీ వార్త విలేకరి):** బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శీనన్న పిలుపు మేరకు దేశవ్యాప్తంగా జరుగుతున్న జాతి జనగణనలో భాగంగా ఓబీసీల కులగనన చేపట్టాలని జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్ ఆధ్వర్యంలో కోర్టు చౌరస్తా లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపడం జరిగింది నిరసన అనంతరం ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి చెల్పూరి విష్ణుమాచారి మాట్లాడుతూ దేశంలో అన్నింటికీ లెక్కలు ఉన్నాయి బీసీల లెక్కలు తీయాలని తద్వారా బీసీలకు రావలసిన రిజర్వేషన్లు పూర్తి గణాంకాల ద్వారానే సాధ్యమని వారు అన్నారు ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఆలోచించి ఓబీసీల కాలాన్ని దేశవ్యాప్తంగా జరిగే జాతి జనగణనలో బీసీ కులగనన యొక్క అంశాన్ని చేర్చాలని వారు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు బీసీ యువజన సంఘం అధ్యక్షుడు మాదాసు.సంజీవ్ బీసీ కుల సంఘాల అధ్యక్షుడు జిఎస్ ఆనంద్ బిసి సంఘం కార్యదర్శులు దుంపట్టపెల్లి మురళి. వాయిల రాజకుమార్ బీసీ విద్యార్థి సంఘం నాయకులు గాజే ప్రజ్యోత్. కుసుంబా ఆదర్శ్. లు పాల్గొన్నారు...

# బొబ్బిల్లి వేణుగోపాలస్వామి ఆలయంలో భక్తిశ్రద్ధలతో రుద్రార్చన--సిందూరార్చన

**మచిలీపట్నం, ఆగస్టు 24(మీ వార్త ప్రతినిధి)** విశ్వ హిందూ పరిషత్ కృష్ణా జిల్లా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆధ్యాత్మిక కార్యక్రమాల పరంపరలో భాగంగా 24.8.2026 ఉదయం 10 గంటలకు బోబిల్లి వేణుగోపాలస్వామి ఆలయంలో రుద్రార్చన--సిందూరార్చన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.వేద మంత్రోచ్చారణలు, పూజా కార్యక్రమాలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని రుద్రార్చన, సిందూరార్చనలో భక్తిపూర్వకంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మొత్తం 49 మంది మహిళలు పాల్గొనడం విశేషం.
రుద్రార్చన ద్వారా శివతత్వాన్ని స్మరించుకోవడంతో పాటు, సిందూరార్చన ద్వారా శక్తి ఆరాధనకు ప్రాధాన్యతనిచ్చారు. వ్యక్తిగత శ్రేయస్సుతో పాటు కుటుంబ సౌఖ్యం, సమాజ శాంతి, దేశాభివృద్ధి మరియు సర్వలోక క్షేమం కోసం ప్రార్థనలు నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్ కృష్ణా జిల్లా కార్యాలయ ప్రముఖ్ శ్రీ జొన్నలగడ్డ సుబ్రహ్మణ్యం, శ్రీ ప్రసన్నాంజనేయులు, శ్రీమతి సుభాషిణి, శ్రీ దూళిపాల రాము, ఆలయ పూజారి శ్రీమతి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. నిర్వాహకులు కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లు చేసి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించారు.విశ్వ హిందూ పరిషత్ కృష్ణా జిల్లా అధ్యక్షులు డా. బురగడ్డ శ్రీనాథ్ మరియు జిల్లా ప్రభారి



శ్రీ పి వి ఎస్ నాయుడు ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళా భక్తులకు, ఆలయ పూజారులకు, నిర్వాహకులకు మరియు సహకరించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.
ఆధ్యాత్మిక కార్యక్రమాలు కేవలం పూజా కార్యక్రమాలకే పరిమితం కాకుండా, సమాజంలో భక్తి, ఐక్యత, పరస్పర గౌరవం మరియు ధార్మిక చైతన్యాన్ని పెంపొందించడానికి దోహదపడతాయని వారు పేర్కొన్నారు. కుటుంబాలు, ముఖ్యంగా మహిళలు ఇటువంటి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడం ద్వారా భవిష్యత్ తరాలకు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు మరియు ధార్మిక విలువలను అందించవచ్చని తెలిపారు. బోబిల్లి వేణుగోపాలస్వామి ఆలయంలో జరిగిన ఈ రుద్రార్చన--సిందూరార్చన కార్యక్రమం భక్తుల సమిష్టి భాగస్వామ్యంతో విజయవంతంగా ముగిసింది.
భవిష్యత్తులో కూడా కృష్ణా జిల్లాలోని వివిధ ఆలయాల్లో ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలను కొనసాగిస్తూ, మరింత మంది భక్తులను ధార్మిక కార్యక్రమాలతో అనుసంధానించేందుకు కృషి చేస్తామని విశ్వ హిందూ పరిషత్ కృష్ణా జిల్లా నాయకత్వం తెలిపింది.

# ఫ్రీఎర్రర్,విలేజ్‌గాశ్రీరంగపట్నం గుర్తింపు పొందడం గ్రామస్తుల్లోఉన్నసామరస్యమే కారణం

న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జిల్లా జడ్జ్ శ్రీలక్ష్మి

**కోరుకొండ ఆగస్టు 24 (మీ వార్త ప్రతినిధి)** తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ మండలం శ్రీరంగపట్నంలో ఒకే సామాజిక వర్గం ప్రజలు ఎక్కువ శాతం ఉండి ఎటువంటి గొడవలు అల్లర్లు లేకుండా గ్రామాన్ని ఫ్రీ ఎర్రర్ విలేజ్‌గా గుర్తింపు పొందడం గ్రామ ప్రజలకు, గ్రామాన్ని పర్యవేక్షించే అధికారులకు ప్రజాప్రతినిధులకు ఆనందాన్ని నింపుతుందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జిల్లా జడ్జి శ్రీలక్ష్మిపేర్కొన్నారు. స్థానిక తహసీల్దార్ ఎం సునీత ఆధ్వర్యంలో సోమవారం మధ్యాహ్నం గ్రామంలో ప్రత్యేకఅవగాహనకార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా జడ్జి శ్రీలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై గ్రామ ప్రజలకు పలు అంశాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ చట్టాలపై కనీస అవగాహన కలిగి ఉండాలని, ప్రజలు తమ హక్కులు, బాధ్యతలను తెలుసుకోవడంతో పాటు, సమస్యలు తలెత్తినప్పుడు వాటిని చట్టపరమైన మార్గాల్లోపరిష్కరించుకోవాలని సూచించారు. చిన్నచిన్న వివాదాలు పెద్ద సమస్యలుగా మారకుండా పరస్పర చర్చల ద్వారా పరిష్కరించుకోవడం ద్వారా గ్రామంలోప్రశాంతవాతావరణాన్ని నెలకొల్పవచ్చన్నారు. చట్టాలపై అవగాహన ప్రతి ఒక్కరికీ అవసరమని,




గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు న్యాయపరమైన అంశాలపై అవగాహన కల్పించడమే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ప్రధాన ఉద్దేశ్యమని వివరించారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, పిల్లలు, పేదలు, అణగారిన వర్గాలకు అందుబాటులో ఉన్నఉచితన్యాయసేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలనిసూచించారు. చట్టపరమైన సమస్య ఎదురైనప్పుడుభయపడాల్సిన అవసరం లేదని, ప్రతి ఒక్కరికీ న్యాయం పొందే హక్కు ఉందని అధికారులు వివరించారు. ఆర్థికంగా వెనుకబడిన వారికి ఉచిత న్యాయ సహాయం అందించే అవకాశాలు ఉన్నాయని తెలిపారు.న్యాయసేవాధికార సంస్థ ద్వారా అందించే సేవలనుప్రజలువినియోగించుకోవాలని కోరారు.ఫ్రీ ఎర్రర్ విలేజ్‌గా శ్రీరంగపట్నం గుర్తింపు పొందడం గ్రామ ప్రజల బాధ్యతాయుతమైన ప్రవర్తనకు, సామాజిక చైతన్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. గ్రామంలో ప్రజల మధ్య ఐక్యత, పరస్పర గౌరవం, చట్టాల పట్ల అవగాహన ఉంటే గ్రామం మరింత అభివృద్ధి చెందుతుందని జిల్లా జడ్జి శ్రీలక్ష్మి పేర్కొన్నారు. గ్రామంలోని యువత కూడా చట్టాలపై అవగాహన పెంచుకుని ఇతరులకు కూడా అవగాహన కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ.. గ్రామంలోశాంతి,సామరస్యం కొనసాగేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగావ్యవహరిస్తామనితెలిపారు.గ్రామఅభివృద్ధికి కేవలం మౌలిక సదుపాయాలే కాకుండా చట్టంపట్ల అవగాహన, సామాజిక బాధ్యత, పరస్పర సహకారం, శాంతియుత వాతావరణం కూడా ఎంతో అవసరమని స్పష్టం చేశారు.శ్రీరంగపట్నం 'ఫ్రీ ఎర్రర్ విలేజ్'గా గుర్తింపు పొందడం గ్రామ ప్రజలకు ఒక ప్రత్యేక గౌరవంగా నిలిచింది. ఈ గుర్తింపును భవిష్యత్తులోనూ కొనసాగిస్తూ మరింత ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రజలు, అధికారులు కలిసి ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కోరుకొండ సబ్ ఇన్స్పెక్టర్ రమేష్, ఐసిడిఎస్ సిడిపిఓ సంధ్యారాణి, సోషల్ వెల్ఫేర్ సిబ్బంది,స్థానిక నాయకులు తనకాలనాగేశ్వరరావు,మద్దాల రమణ,గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజల క్షేమం కోసం కోటి పుష్పార్చన : ఎమ్మెల్యే బొలిశెట్టి

**తాడేపల్లిగూడెం ఆగస్టు 24 (మీ వార్త ప్రతినిధి)** శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని ఈ నెల 28వ తేదీన ఉదయం 9 గంటలకు బలుసులమ్మ దేవస్థానంలో ప్రజల క్షేమం కోసమే కోటి పుష్పార్చన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోటి పుష్పార్చన గోడపత్రికను ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ అందరూ ఆయురారోగ్యాలు,ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని,ఎండల తీవ్రత,ఎల్ నినో వంటి వాతావరణ పరిస్థితుల నుండి రక్షణ కలగాలని, రైతాంగం సుభిక్షంగా ఉండాలని కోటి పుష్పార్చన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రత్యేకంగా భక్తులు, దాతల సహకారంతో సుమారు మూడు టన్నుల బరువుతో కూడిన కోటి పూలతో అమ్మవారికి 'కోటి పుష్పార్చన' మహోత్సవాన్ని నిర్వహిస్తున్నామన్నారు. తాడేపల్లిగూడెం పరిసర ప్రాంతాల భక్తులు, ఆడపడుచులు అధిక సంఖ్యలో తరలివచ్చి ఈ మహోత్సవాన్ని జయప్రదం చేసి, అమ్మవారి కృపా




కటాక్షాలకు పాత్రులు కాగలరని విజ్ఞప్తి చేశారు.ఆలయ చైర్మన్ శ్రీరంగం ఆంజి మాట్లాడుతూ శుక్రవారం ఉదయం 9 గంటలకు ఊరేగింపుగా గొల్లగూడెం శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం నుండి ప్రారంభమై అమ్మవారి గుడి వరకు శోభాయాత్ర సాగుతుందని, తాడేపల్లిగూడెం నియోజకవర్గ ప్రజలందరూ ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొని, అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు దాట్ల జగన్నాథ రాజు,నీలం సురేష్,ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

## మండల అధ్యక్షుడు పుట్టినరోజు హాజరైన -ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ

మామిడి కూతురు (మీ వార్త విలేఖరి ఐ రవి). డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, మామిడికుదురు మండలం నగరం గ్రామంలో మామిడికుదురు మండల జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ జాలెం శ్రీనివాస రాజా గారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో పి.గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులుశ్రీ జాలెం శ్రీనివాస రాజా పాల్గొని, శ్రీ జాలం శ్రీనివాస రాజు గారికి పుష్పగుచ్ఛం అందజేసి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ శ్రీ జాలం శ్రీనివాస రాజు గారు జనసేన పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి చేస్తున్న కృషిని అభినందించారు. ఆయనకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, మరెన్నో విజయాలు కలగాలని ఆకాంక్షించారు.



ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మొల్లేటి శ్రీనివాస్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పెనుమా లక్ష్మి,టిడిపి మండల అధ్యక్షులు బోనం నాగేశ్వరరావు, కాపునాడు అధ్యక్షులు సుధా బాబ్జి , మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కొమ్ముల కొండలరావు,మండల యూత్ ప్రెసిడెంట్ బల్ల సతీష్, మాజీ సర్పంచ్ ఆడబాల తాతకాపు, ఎంపీటీసీ కొమ్ముల జంగమయ్య, చెరుకూరి పార్వతి దేవి సత్తిబాబు, విల్లా సుబ్బారావు,కంకిపాటి నరసింహారావు, మాజీ సర్పంచ్ బల్ల సత్యనారాయణ, తుందూరు బుజ్జి,సొసైటీ చైర్మన్ మంద గాంధీ, అప్పల వీరబాబు, ఆత్మ కమిటీ నంబర్ పినిశెట్టి చంద్రశేఖర్ , టిడిపి గ్రామ శాఖ జాలం సుబ్బారావు,జాలం రాజేష్ , జాలెం వెంకటేశ్వరరావు, బొరుసు బాబి ఇంజే రవి, గ్రామ శాఖలు, మార్కెట్ డైరెక్టర్లు ,పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొని శ్రీ జాలం శ్రీనివాస రాజు గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## లంబాడీలకు ఏజెన్సీ సర్టిఫికెట్ల నిలుపుదలకు వినతి - ఆదివాసి సంక్షేమ పరిషత్




**కుక్కునూరు, ఆగస్టు 24 (మి వార్తా ప్రతినిధి)** మండలంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో డిప్యూటీ తహశీల్దార్ కు వినతి పత్రం అందజేశారు.
ఈ సందర్భంగా ఏ ఎస్ పి డివిజన్ అధ్యక్షులు పొడియం వేణుగోపాల్, మండల కార్యదర్శి జె రఘుబాబు, పి చినబాబు మాట్లాడుతూ
1976లో కలపబడ్డ బంజారా/లంబాడీలకు మరియు గిరిజనేతరులకు ఏజెన్సీ సర్టిఫికెట్లు మంజూరు చేయరాదని డిమాండ్ చేశారు. స్థానిక ఆదివాసీలకు మాత్రమే ఏజెన్సీ సర్టిఫికెట్లు మంజూరు చేయాలని కోరారు.1950 గెజిట్ లో చేరిన ఆదివాసీలకు మాత్రమే ఏజెన్సీ సర్టిఫికెట్లు మంజూరు చేయాలని 1950 సంవత్సరానికి సంబంధించిన ఆధారంగా మాత్రమే సర్టిఫికెట్లను జారీ చేసి అక్రమ షెడ్యూల్ కుల ధ్రువీకరణ పత్రాలను గిరిజనేతరులకు మంజూరు చేయరాదన్నారు స్థానికేతరులకు ఇస్తున్న సర్టిఫికెట్ల వల్ల స్థానిక గిరిజనుల హక్కులకు భంగం కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.
ఈ నిబంధనలను ఉల్లంఘించి సర్టిఫికెట్లు జారీ చేస్తే ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో ఏ ఎస్ పి నాయకులు, గిరిజన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## రామాలయ నిర్మాణానికి 40 లక్షలు నిధులు మంజూరు చేయించిన ఎంఎల్ఏ సత్య ప్రభ.



**రౌతులపూడి ఆగస్టు 24 :( మీ వార్త న్యూస్ ప్రతినిధి )** రౌతులపూడి మండలంలోని ఏ మల్లవరం గ్రామంలో రామాలయ నిర్మాణానికి ప్రత్తిపాడు శాసనసభ్యురాలు వరపుల సత్య ప్రభ రాజా 40 లక్షలు నిధులు మంజూరు చేయించారు. దీనితో మన గ్రామంలోని ప్రజలంతా హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతాపూర్వకంగా గ్రామంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు ఎమ్. ఎల్. ఎ సత్య ప్రభను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధితోపాటు రౌతులపూడి మండల అభివృద్ధి కొరకు ఎన్నో కార్యక్రమాలు సత్య ప్రభు రాజా చేపడుతున్నారని ఈ సందర్భంగా టిడిపి నాయకులు లెక్కల రామన్నారు. గవిరెడ్డి గురునాథ్ కోటమి నాయకులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు

## రైతుల అభ్యున్నతికి సహకార సంఘాలు నిరంతరం కృషి చేయాలి : ఎమ్మెల్యే బొలిశెట్టి



**తాడేపల్లిగూడెం,ఆగస్టు 24 (మీ వార్త ప్రతినిధి)** రైతుల అభ్యున్నతికి వ్యవసాయ సహకార సంఘాలు నిరంతరం కృషి చేయాలని ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు.స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం జిల్లా వ్యవసాయ సహకార సంఘాల అధికారులు, గ్రామీణ సహకార సంఘాల అధ్యక్ష, కార్యదర్శుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సహకార సంఘాలు రైతులకు మరింత మేలు చేసేలా పనిచేయాలన్నారు.రైతుల సాగు భూములకు పంటల బీమా తప్పనిసరిగా చేయించాలని, ప్రభుత్వ పథకాల ద్వారా గరిష్ట ప్రయోజనం అందేలా చూడాలని ఆదేశించారు.కామన్ గుడ్ ఫండ్ నిధులను గ్రామాల అభివృద్ధికి సద్వినియోగం చేయాలని, ప్రజోపయోగ అభివృద్ధి కార్యక్రమాల్లో సహకార సంస్థలు భాగస్వాములు కావాలని సూచించారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల సారథ్యంలో కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేసి, భారీ నిధులు కేటాయించిందని, ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా సహకార సంఘాలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ లు దాసరి అప్పన్న,అడపా ప్రసాద్, ములగాల శివ కేశవ, పారిచర్ల ప్రసాద్ తదితర సొసైటీల చైర్మన్ లు,అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## పదో అదనపు జిల్లా కోర్టు లో మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు లంకిశెట్టి సాయి ఫణి సంతోష్

**మచిలీపట్నం ఆగస్టు 24(మీ వార్త ప్రతినిధి)** నేడు మచిలీపట్నం పదో అదనపు జిల్లా కోర్టు కు హాజరైన మాజీ మంత్రి శ్రీ దేవినేని ఉమామహేశ్వర తో లంకిశెట్టి సాయి ఫణి సంతోష్ కలిసినారు.



# కాకినాడలో ఇటీవల చోటుచేసుకున్న తీవ్ర విషాదకర ఘటనపై

విశ్వ హిందూ పరిషత్ ,కృష్ణా జిల్లా కమిటీ అర్జీ



**మచిలీపట్నం ఆగస్టు 24(మీ వార్త ప్రతినిధి)**
విషయం: కాకినాడ ఇంజనీర్ కుటుంబ విషాద ఘటన --- మోసపూరిత సంబంధాలు, బలవంతం, బ్లాక్‌మెయిల్, అక్రమ మతమార్పిడులు, దోపిడీ మరియు ఆధారాలతో నిర్ధారితమైన వ్యవస్థీకృత నేర నెట్‌వర్క్‌లపై కఠిన చర్యలకు ఒక హెచ్చరిక
ముఖ్యమంత్రి కి,కాకినాడలో ఇటీవల చోటుచేసుకున్న తీవ్ర విషాదకర ఘటనపై మీ తక్షణ దృష్టిని ఆకర్షించేందుకు ఈ వినతిపత్రాన్ని సమర్పిస్తున్నాము. ఈ ఘటనలో ఒక పంచాయతీరాజ్ ఇంజనీర్, ఆయన భార్య, కుమార్తె ఆత్మహత్య చేసుకున్నట్లు, ఒక చిన్న మనవడు ప్రాణాలతో బయటపడినట్లు సమాచారం.ఈ ఘటనకు సంబంధించి వెలుగులోకి వస్తున్న ఆరోపణలు, ఆత్మహత్యా లేఖల్లో ఉన్నట్లు వెల్లడైన అంశాలు మరియు ఇతర ఆధారాలను దృష్టిలో ఉంచుకుని, కేసుపై సమగ్రంగా, నిష్పాక్షికంగా, వృత్తిపరంగా మరియు కాలపరిమితితో కూడిన దర్యాప్తు జరగాల్సిన అవసరం ఉంది.దర్యాప్తులో వేధింపులు, మోసం, మాయమాటలతో ఏర్పరచిన సంబంధాలు, బ్లాక్‌మెయిల్, బలవంతం, ఆర్థిక లేదా లైంగిక దోపిడీ, అక్రమ మతమార్పిడి లేదా వ్యవస్థీకృత నేర నెట్‌వర్క్ ప్రమేయం ఉన్నట్లు ఆధారాలతో నిర్ధారణ అయితే, బాధ్యులపై చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలి.అదే సమయంలో, ఈ ఘటనను కేవలం ఒక కుటుంబానికి సంబంధించిన వ్యక్తిగత విషాదంగా మాత్రమే కాకుండా, ఇటువంటి నేరాలు మరెక్కడైనా జరుగుతున్నాయా, బాధితులు ఫిర్యాదు చేయకుండా మౌనంగా ఉన్నారా, పరస్పరం సంబంధం లేని కేసుల్లో ఒకే విధమైన నమూనాలు కనిపిస్తున్నాయా అనే అంశాలను పరిశీలించడానికి ఒక అవకాశంగా ప్రభుత్వం పరిగణించాలి. 1. "లవ్ జిహాద్" ఆరోపణలపై ఆధారపూర్వక దర్యాప్తు అవసరం "లవ్ జిహాద్" అనే పదం దేశవ్యాప్తంగా ప్రజా చర్చలో వివిధ సందర్భాల్లో ఉపయోగించబడుతోంది. తప్పుడు గుర్తింపు, మతం లేదా వివాహ స్థితిని దాచడం, మోసపూరిత సంబంధాలు, వివాహం పేరుతో తప్పుడు హామీలు, భావోద్వేగ మానిప్యులేషన్, బ్లాక్‌మెయిల్, బలవంతం, దోపిడీ లేదా మతమార్పిడికి ఒత్తిడి వంటి ఆరోపణలు ఇందులో ప్రస్తావించబడుతున్నాయి.అయితే, ప్రతి అంతర్మత సంబంధాన్ని అనుమానాస్పదంగా చూడడం లేదా ప్రతి ఆరోపణను ఆధారాలు లేకుండా నిజమని ప్రకటించడం సరైన విధానం కాదు.పరస్పర సమ్మతితో ఇద్దరు ప్రాప్తవయస్కులు ఏర్పరచుకునే సంబంధం లేదా వివాహం వారి వ్యక్తిగత హక్కు. అయితే తప్పుడు గుర్తింపు, మోసం, బ్లాక్‌మెయిల్, బలవంతం, లైంగిక లేదా ఆర్థిక దోపిడీ, మానవ అక్రమ రవాణా లేదా అక్రమ మతమార్పిడికి సంబంధించిన నేరం ఆధారాలతో నిర్ధారణ అయితే, దానిని కేవలం "వ్యక్తిగత సంబంధం"గా పరిగణించకూడదు.మోసం ప్రేమ కాదు.
వంచన సమ్మతి కాదు.
బలవంతం మత స్వేచ్ఛ కాదు.
బ్లాక్‌మెయిల్ వివాహం కాదు.
దోపిడీ సంబంధం కాదు.నిరూపితమైన నేరంపై మతం, రాజకీయ ప్రభావం లేదా సామాజిక ఒత్తిడితో సంబంధం లేకుండా చట్టం సమానంగా అమలవ్వాలి.
2. కాకినాడ ఘటన ఒక పెద్ద సమస్యకు సంకేతమా? సంబంధాల్లో వేధింపులు, బెదిరింపులు, బ్లాక్‌మెయిల్, ఆర్థిక దోపిడీ లేదా మానసిక ఒత్తిడికి గురయ్యే అనేక మంది పోలీసులను ఆశ్రయించకపోవచ్చు.దీనికి సామాజిక అపవాదు, కుటుంబ పరువు, బెదిరింపులు, ఆర్థిక ఆధారపడటం, బ్లాక్‌మెయిల్, ప్రతీకార భయం, మహిళలు లేదా పిల్లల భద్రతపై ఆందోళన వంటి కారణాలు ఉండవచ్చు.అందువల్ల కాకినాడ ఘటనను ఒక హెచ్చరికగా తీసుకుని, ఆంధ్రప్రదేశ్‌లో ఇలాంటి ఇతర కేసులు ఉన్నాయా, వాటిలో పరస్పర సంబంధాలు లేదా ఒకే విధమైన కార్యకలాపాల నమూనాలు ఉన్నాయా అనే అంశాలను పరిశీలించాలి.ఇది కేవలం ఒక కేసు దర్యాప్తుతో ముగిసే అంశం కాదు.
ఇంటెలిజెన్స్ ఆధారిత దర్యాప్తు, డిజిటల్ ఫోరెన్సిక్ విశ్లేషణ మరియు కేసుల మధ్య నమూనాలను గుర్తించే వ్యవస్థ అవసరం. 3. వ్యవస్థీకృత నేర నెట్‌వర్క్ ఉంటే దాని పూర్తి స్థాయి దర్యాప్తు,ఆధారాలతో వ్యక్తులు ఒంటరిగా కాకుండా ఒక విస్తృత నెట్‌వర్క్ సహకారంతో పనిచేస్తున్నట్లు తేలితే, దర్యాప్తు కేవలం ప్రత్యక్ష నిందితుల వద్ద ఆగకూడదు.దర్యాప్తులో:మధ్యవర్తులు; నియామకదారులు;సహాయకులు;వసతి కల్పించేవారు;ఆర్థిక సహాయకులు;నకిలీ గుర్తింపు పత్రాల సరఫరాదారులు;డిజిటల్ గ్రూమింగ్‌కు పాల్పడేవారు;మోసపూరిత వివాహాలకు సహకరించేవారు;అక్రమ మతమార్పిడికి సహకరించే వ్యక్తులు;నేర కార్యకలాపాలకు ఉపయోగించిన ఆర్థిక మార్గాలు,వంటి అంశాలను పరిశీలించాలి.అయితే, ఏ సంస్థ లేదా వ్యక్తినైనా కేవలం అనుమానం ఆధారంగా లక్ష్యంగా చేయకుండా, విశ్వసనీయ ఆధారాలు, చట్టబద్ధమైన దర్యాప్తు మరియు న్యాయపరమైన ప్రక్రియ ఆధారంగా మాత్రమే చర్యలు తీసుకోవాలి. 4. ఇతర రాష్ట్రాల చట్టాలను అధ్యయనం చేయాలి.అక్రమ మతమార్పిడులను నియంత్రించేందుకు వివిధ రాష్ట్రాలు ఇప్పటికే ప్రత్యేక చట్టాలను అమలు చేస్తున్నాయి.ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, హర్యానా, హిమాచల్ ప్రదేశ్, మధ్యప్రదేశ్, గుజరాత్, జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, అరుణాచల్ ప్రదేశ్ తదితర రాష్ట్రాల చట్టాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమగ్రంగా అధ్యయనం చేయాలి.బలవంతం, మోసం, తప్పుడు సమాచారం, ప్రలోభం, అనుచిత ప్రభావం ద్వారా జరిగే అక్రమ మతమార్పిడులను నిరోధించే రాజ్యాంగబద్ధమైన మరియు న్యాయపరంగా నిలబడగల ఉత్తమ నిబంధనలను ఆంధ్రప్రదేశ్‌లో అమలు చేయడాన్ని పరిశీలించాలి. 5. సమగ్ర ఆంధ్రప్రదేశ్ చట్టంఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అవసరమని భావిస్తే, మోసపూరిత సంబంధాలు, బలవంతపు లేదా మోసపూరిత మతమార్పిడులు మరియు సంబంధిత నేరపూరిత దోపిడీని నిరోధించేందుకు సమగ్ర చట్టాన్ని రూపొందించాలి.చట్టంలో ప్రత్యేకంగా:ఏ. మోసపూరిత గుర్తింపు తప్పుడు గుర్తింపు, మతం, వివాహ స్థితి లేదా ఇతర ముఖ్యమైన వ్యక్తిగత సమాచారాన్ని ఉద్దేశపూర్వకంగా దాచడం లేదా తప్పుడు సమాచారం ఇవ్వడం ద్వారా దోపిడీకి పాల్పడితే చర్యలు.బి. వివాహానికి సంబంధించిన అక్రమ మతమార్పిడిబలవంతం, మోసం, తప్పుడు సమాచారం, బెదిరింపు, ప్రలోభం లేదా అనుచిత ప్రభావం ద్వారా వివాహానికి అనుసంధానించి మతమార్పిడికి పాల్పడితే కఠిన చర్యలు.సి. తప్పుడు వివాహ హామీ,ఉద్దేశపూర్వకంగా తప్పుడు వివాహ హామీ ఇచ్చి లైంగిక, ఆర్థిక లేదా ఇతర రకాల దోపిడీకి పాల్పడితే వర్తించే క్రిమినల్ చట్టాల ప్రకారం చర్యలు.డి. వ్యవస్థీకృత నేర కార్యకలాపాలు,పలువురు కలిసి మోసపూరిత సంబంధాలు, దోపిడీ లేదా అక్రమ మతమార్పిడికి సహకరిస్తున్నట్లు ఆధారాలతో నిర్ధారణ అయితే, చట్టప్రకారం అదనపు కఠిన చర్యలు.ఈ. డిజిటల్ నేరాలు,నకిలీ సోషల్ మీడియా ఖాతాలు, డిజిటల్ గ్రూమింగ్, ఆన్‌లైన్ బెదిరింపులు, సైబర్ బ్లాక్‌మెయిల్ మరియు డిజిటల్ ఆర్థిక లావాదేవీలను కూడా దర్యాప్తులో పరిగణించాలి.ఎఫ్. ఆర్థిక దర్యాప్తువ్యవస్థీకృత నేర కార్యకలాపాలకు అనుమానాస్పద నిధులు ఉపయోగిస్తున్నట్లు ఆధారాలు ఉంటే, చట్టప్రకారం ఆర్థిక మార్గాలను దర్యాప్తు చేయాలి. జి. బలహీన వర్గాల రక్షణమైనర్లు, మహిళలు, దివ్యాంగులు మరియు ఇతర బలహీన వర్గాలపై నేరం జరిగితే ప్రత్యేక రక్షణ మరియు కఠిన చర్యలు ఉండాలి. 6. బాధితుల రక్షణచట్టం యొక్క ప్రధాన లక్ష్యం బాధితుల రక్షణ కావాలి.బెదిరింపులు, బ్లాక్‌మెయిల్ లేదా బలవంతానికి గురైన వ్యక్తులకు: తక్షణ పోలీసు రక్షణ; గోప్యమైన ఫిర్యాదు వ్యవస్థ; న్యాయ సహాయం; కౌన్సెలింగ్; అవసరమైతే తాత్కాలిక ఆశ్రయం;డిజిటల్ భద్రతా సహాయం;పునరావాస సహాయంఅందుబాటులో ఉండాలి. 7. ప్రత్యేక దర్యాప్తు వ్యవస్థరాష్ట్రస్థాయిలో "అక్రమ మతమార్పిడి మరియు మోసపూరిత సంబంధాల దర్యాప్తు విభాగం" ఏర్పాటు చేయడాన్ని ప్రభుత్వం పరిశీలించవచ్చు.ఈ విభాగం విశ్వసనీయ ఫిర్యాదులను నమోదు చేసి, పునరావృతమయ్యే నేర నమూనాలను గుర్తించి, అవసరమైనప్పుడు జిల్లాల మధ్య దర్యాప్తును సమన్వయంచేయగలదు.అయితే చట్టబద్ధమైన అంతర్మత సంబంధాలు లేదా వ్యక్తిగత స్వేచ్ఛపై అనవసర నిఘా ఉండకూడదు. 8. ప్రైవేట్ శిక్షణా సంస్థలు మరియు అకాడమీలలో భద్రత,యువతులు లేదా మైనర్లు ఎక్కువ సమయం గడిపే ప్రైవేట్ కోచింగ్ సెంటర్లు, శిక్షణా సంస్థలు, అకాడమీలు మరియు నివాస శిక్షణా కేంద్రాల్లో భద్రతా ప్రమాణాలను బలోపేతం చేయాలి.శిక్షకులు మరియు సిబ్బందికి: గుర్తింపు ధృవీకరణ;నేపథ్య పరిశీలన;సేఫ్‌గార్డింగ్ విధానాలు;ఫిర్యాదు పరిష్కార వ్యవస్థ;వేధింపుల నివేదిక విధానం;బాలల రక్షణ చర్యలు;కాలానుగుణ తనిఖీలు,వంటి వ్యవస్థలను అమలు చేయడాన్ని పరిశీలించాలి.ఈ నిబంధనలు మతం లేదా వర్గంతో సంబంధం లేకుండా అందరికీ సమానంగా వర్తించాలి. 9. రాజ్యాంగ హక్కులకు పూర్తి రక్షణప్రతిపాదిత చట్టం రాజ్యాంగబద్ధంగా ఉండటం అత్యంత ముఖ్యం.పరస్పర సమ్మతితో వివాహం చేసుకునే ఇద్దరు ప్రాప్తవయస్కులను, వారు వేర్వేరు మతాలకు చెందినవారైనా, వేధించడం లేదా లక్ష్యంగా చేయడం ఈ చట్టం ఉద్దేశం కాదని స్పష్టంగా పేర్కొనాలి.లక్ష్యం నేరం --- మతం కాదు.లక్ష్యం మోసం --- అంతర్మత సంబంధం కాదు.లక్ష్యం బలవంతం --- సమ్మతితో జరిగే వివాహం కాదు.లక్ష్యం దోపిడీ --- నిజమైన మత స్వేచ్ఛ కాదు.లక్ష్యం వ్యవస్థీకృత నేరం --- ఏ ఒక్క సమాజం కాదు.అదే సమయంలో, నిరూపితమైన నేరంపై ఎటువంటి రాజకీయ లేదా మతపరమైన రక్షణ ఉండకూడదు. 10. కాకినాడ ఘటనపై సమగ్ర దర్యాప్తు,కాకినాడ విషాద ఘటనలో దర్యాప్తు ప్రత్యక్ష నిందితులకే పరిమితం కాకుండా, అవసరమైతే విస్తృత కోణాల్లో కొనసాగాలి.దర్యాప్తు స్పష్టంగా సమాధానం ఇవ్వాల్సిన ప్రశ్నలు:
ఎవరు పరిచయం కల్పించారు?
ఎవరు సహకరించారు?ఎవరు ఆర్థిక సహాయం చేశారు?ఎవరు సమావేశాలు లేదా ఇతర ఏర్పాట్లు చేశారు?ఎవరైనా మతమార్పిడికి సహకరించారా?
ఎవరైనా బెదిరింపు లేదా బ్లాక్‌మెయిల్‌కు పాల్పడ్డారా?
ఏదైనా విస్తృత నెట్‌వర్క్ ఉందా?అయితే ప్రతి ప్రశ్నకు సమాధానం దర్యాప్తులో లభించే ఆధారాల ఆధారంగానే నిర్ణయించాలి. 11. ముందస్తు నివారణ వ్యవస్థ అవసరం,మరిన్ని కుటుంబాలు ఇలాంటి విషాదాలను ఎదుర్కొనే వరకు వేచి ఉండకూడదు.ముందస్తు ఫిర్యాదు ? వృత్తిపరమైన దర్యాప్తు ? బాధితుల రక్షణ ? నెట్‌వర్క్ గుర్తింపు ? ఆర్థిక దర్యాప్తు ? న్యాయపరమైన చర్య ? పునరావృతం నివారణ.అనే విధానాన్ని రాష్ట్రంలో బలోపేతం చేయాలి. 12. ముఖ్యమంత్రి గారికి మా ప్రధాన విజ్ఞప్తులు
1. కాకినాడ ఇంజనీర్ కుటుంబ విషాద ఘటనపై సమగ్ర, నిష్పాక్షిక మరియు కాలపరిమితితో కూడిన దర్యాప్తుకు ఆదేశించాలి. 2. మోసపూరిత సంబంధాలు, బ్లాక్‌మెయిల్, బలవంతం మరియు అక్రమ మతమార్పిడికి సంబంధించిన ఆరోపణలను ఆధారాల ఆధారంగా దర్యాప్తు చేయాలి. 3. విస్తృత నేర నెట్‌వర్క్ ప్రమేయం ఉందా అనే అంశాన్ని పరిశీలించాలి. 4. సీనియర్ పోలీసు అధికారులు, న్యాయ నిపుణులు, సైబర్ క్రైమ్ నిపుణులు మరియు మహిళా రక్షణ నిపుణులతో ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేయాలి. 5. ఇతర రాష్ట్రాల అక్రమ మతమార్పిడి నిరోధక చట్టాలను అధ్యయనం చేయాలి. 6. రాజ్యాంగ రక్షణలతో కూడిన సమగ్ర ఆంధ్రప్రదేశ్ చట్టాన్ని రూపొందించడాన్ని పరిశీలించాలి. 7. తీవ్రమైన కేసుల కోసం ప్రత్యేక రాష్ట్రస్థాయి దర్యాప్తు వ్యవస్థను ఏర్పాటు చేయాలి.
8. సైబర్ క్రైమ్ మరియు డిజిటల్ ఫోరెన్సిక్ సామర్థ్యాలను బలోపేతం చేయాలి.
9. ఆధారాలు ఉన్నచోట ఆర్థిక నెట్‌వర్క్‌లను దర్యాప్తు చేయాలి. 10. నేర కార్యకలాపాల్లో ప్రమేయం ఆధారాలతో నిర్ధారణ అయిన వ్యక్తులు లేదా సంస్థలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. 11. బాధితులకు తక్షణ రక్షణ మరియు న్యాయ సహాయం అందించాలి. 12. ప్రైవేట్ శిక్షణా సంస్థల్లో భద్రతా ప్రమాణాలను బలోపేతం చేయాలి. 13. తప్పుడు ఫిర్యాదులు, రాజకీయ దుర్వినియోగం మరియు నిర్దోషుల వేధింపులను నిరోధించే రక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయాలి. 14. రాష్ట్రవ్యాప్తంగా పరస్పరం సంబంధం లేని కేసుల్లో ఒకే విధమైన నేర నమూనాలను గుర్తించే వ్యవస్థను ఏర్పాటు చేయాలి.ముగింపు:కాకినాడ విషాదం ఒక కుటుంబానికి జరిగిన హృదయవిదారక నష్టం మాత్రమే కాదు. ఇది సమాజం మరియు ప్రభుత్వాన్ని కొన్ని ముఖ్యమైన ప్రశ్నలు అడగాల్సిన పరిస్థితిని సృష్టించింది:
ఇంకా ఎవరైనా బాధితులు మౌనంగా ఉన్నారా?
ఇంకా ఎన్ని కుటుంబాలు భయంతో లేదా ఒత్తిడితో బాధపడుతున్నాయి?సాధారణ సంబంధాల ముసుగులో నేర కార్యకలాపాలు జరుగుతున్నాయా?
ఇలాంటి నేరాలను ముందుగానే గుర్తించడానికి ప్రస్తుత వ్యవస్థ సరిపోతుందా?ఈ ప్రశ్నలకు ఆధారాలతో కూడిన సమాధానాలు అవసరం.మోసం, తప్పుడు గుర్తింపు, బలవంతం, బ్లాక్‌మెయిల్, దోపిడీ, మానవ అక్రమ రవాణా లేదా అక్రమ మతమార్పిడిని నేరపూరిత ప్రయోజనాల కోసం ఉపయోగిస్తున్నట్లు నిర్ధారణ అయితే, ప్రభుత్వం కఠినంగా స్పందించాలి.రాజకీయ రక్షణ ఉండకూడదు.ఎంపికచేసిన చట్ట అమలు ఉండకూడదు.నిరూపితమైన నేరంపై ఎటువంటి రాజీ ఉండకూడదు.అదే సమయంలో, పరస్పర సమ్మతితో జరిగే నిజమైన అంతర్మత సంబంధాలు మరియు వివాహాలకు రాజ్యాంగ రక్షణ కొనసాగాలి.ఆంధ్రప్రదేశ్ మహిళలు, కుటుంబాలు, పిల్లలు, బలహీన వర్గాలు మరియు వ్యక్తిగత స్వేచ్ఛను రక్షిస్తూ, ఆధారాలతో నిరూపితమైన నేరపూరిత దోపిడీపై కఠినంగా వ్యవహరించే ఆదర్శ రాష్ట్రంగా నిలవాలి.కాకినాడ విషాదం భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా నివారణాత్మక సంస్కరణలకు ఒక మలుపుగా మారాలని మేము కోరుతున్నాము.నిజమైన స్వేచ్ఛను రక్షించాలి.
మోసాన్ని శిక్షించాలి.బలవంతాన్ని నిరోధించాలి.
బాధిత మహిళలు మరియు కుటుంబాలను రక్షించాలి.నిరూపితమైన నేర నెట్‌వర్క్‌లను విచ్ఛిన్నం చేయాలి.ఇలాంటి విషాదాలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి.ప్రజా భద్రత, మహిళల రక్షణ, కుటుంబ భద్రత, సామాజిక సామరస్యం మరియు చట్టపాలన పరిరక్షణ కోసం ఈ విషయంపై గౌరవనీయ ముఖ్యమంత్రి గారి వ్యక్తిగత జోక్యం మరియు తగిన చర్యలను కోరుతున్నాము. బురగడ్డ శ్రీనాథ్ విశ్వ హిందూ పరిషత్ ,కృష్ణా జిల్లా కమిటీ

## పాత్రికేయులు శ్రీ పృథ్వి కోటయ్య అనారోగ్యంతో మృతిఘననివాళులర్పించారు

పెదన ఎమ్మెల్యే కాగిత

**పెదన ఆగస్టు 24(మీ వార్త ప్రతినిధి)** పెదన పట్టణంలో విశాలాంధ్ర పాత్రికేయులు శ్రీ పృథ్వి కోటయ్య గారు అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న పెదన శాసనసభ్యులు శ్రీ కాగిత కృష్ణ ప్రసాద్ వారి నివాసానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాల వేసి ఘననివాళులర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని, వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.



## స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీలకు అతీతంగా వస్తున్న యువతను ఎన్నుకుందాం ,,

హైకోర్టు న్యాయవాది దేవవరపు రాంబాబు ,,






**పాయకరావుపేట, మీ వార్తా ప్రతినిధి,,**ఆగస్టు 24 : మండలంలోని పాల్తేరు, అంకంపేట గ్రామాలకు చెందిన యువత ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి దళిత కోలనీలో "మన ఊరు-మన బాధ్యత" నాలుగవ గ్రామ సభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హై కోర్టు న్యాయవాది దేవవరపు రాంబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా తొలుత భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్, మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గోసాల తాతారావు నివాసంలో ఏర్పాటు చేసిన ఈ భారీ బహిరంగ సభకు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాంబాబు, మాధవి దంపతులను గ్రామస్తులు దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించి పుష్పగుచ్ఛాలను అందజేశారు. అనంతరం రాంబాబు మాట్లాడుతూ... రానున్న రోజుల్లో రాజకీయాలను యువతే నడిపిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వం నుంచి నిధులు అందుతున్నప్పటికీ గ్రామం ఆశించిన స్థాయిలో అభివృద్ధి చెందకపోవడం బాధాకరమన్నారు. తాను ఏ రాజకీయ పార్టీని లేదా నాయకులను వ్యక్తిగతంగా విమర్శించడం లేదని అయితే కొందరు పనిగట్టుకుని మండల జిల్లా స్థాయి నాయకులను విమర్శిస్తున్నట్లు పుకార్లు పుట్టిస్తున్నారని మండిపడ్డారు. ప్రత్యక్ష రాజకీయాల్లోకి తాను వచ్చింది కేవలం గ్రామ అభివృద్ధి కోసమే తప్ప రాజకీయ స్వలాభం కోసం కాదని స్పష్టం చేశారు. ఇంతవరకు జరిగింది ఒక లెక్క ఇకపై జరిగేది ఒక లెక్క అంటూ విమర్శకులకు పరోక్షంగా చురకలంటించారు. ఏ పని చేతకాక కేవలం రాజకీయాలపై బతికే కొందరు వ్యక్తులు గ్రామ సభలకు వస్తున్న వారిని బెదిరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేద ప్రజలను ప్రభుత్వ పథకాలను తీసేస్తామంటూ బెదిరించడం కాదని దమ్ముంటే తమను ఎదుర్కోవాలని సవాలు విసిరారు. యువతకు పెద్దలు మార్గదర్శకులుగా ఉండి ముందుండి నడిపించాలన్నారు. స్థానికంగా ఉన్న సమస్యలను డిజిటల్ రూపంలో చిత్రీకరించి భద్రపరచుకోవాలని ఐదేళ్ల తర్వాత జరిగే మార్పును చూసి రాష్ట్రం మొత్తం మన గ్రామం వైపు చూసేలా అభివృద్ధి చేసి చూపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక యువత, గ్రామ పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లా డీసీసీబీ కాకినాడ యూనిట్ (ఏపీ సి సి ఏ బి ఇ ఏ)వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎన్నికైనగాజింగంఅప్పారావు



**కోరుకొండ ఆగస్టు 24 (మీ వార్త ప్రతినిధి)** ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఆంధ్రప్రదేశ్ కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకుఎంప్లాయిస్ అసోసియేషన్ ఎన్నికలను రావులపాలెంలో నిర్వహించారు.వాటిలో రాబోయే 3 సవంత్సరాల కాలానికి జరిగిన ప్యానల్ లో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గం కోరుకొండ డీసీసీబీ బ్రాంచ్ మేనేజర్ గాజింగం అప్పారావు వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఏకగ్రీవంగా ఎన్నికైనందున కోరుకొండ డిసిసిబి పరిధిలోగల సొసైటీల సీఈవోలు, సిబ్బంది, రైతులు గాజింగం అప్పారావుకి పూల బొకేలుఅందించి,దుస్సాలు వాలు కప్పి ఘనంగా సత్కరించి ఆయనకు శు భాకాంక్షలుతెలియజేశారు.ఈ కార్యక్రమంలో కోరుకొండ పిఎసిఎస్ సీఈఓ ఆకుల వెంకటరమణ, బూరుగుపూడి సీఈవో ఈదల సుదర్శనరావు, దోసకాయలపల్లి సీఈవో కొయిడాల అప్పలరాజు, శ్రీరంగపట్నం సీఈవో కాళ్ళ గణపతి, కోరుకొండ బ్రాంచ్ సిబ్బంది స్వాతి, ప్రత్యూష, ఆశ, ప్రసాద్ రావు, నాగేశ్వరరావు, పలువురు రైతులు పాల్గొన్నారు.

## నిరుపేద యువతి వైద్య ఖర్చులకు రూ.5 వేలు ఆర్థిక సాయం చేసిన డాక్టర్ చల్లా.



**అమలాపురం, మీ వార్త ప్రతినిధి,** ఆగస్టు, 24 మండలం కేంద్రం ఆలమూరు ఎస్సీ పేటకు చెందిన కాయల రాముడు మనవరాలు లక్ష్మి ఆరోగ్యం క్షీణించిపోవడంతో వైద్యుల సూచనలు మేరకు అత్యవసరంగా కాకినాడ ఆసుపత్రికి తీసుకెళ్ళమనడంతో వైద్య ఖర్చులకు సాయం చెయ్యమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐక్య కాపునాడు ట్రెజరర్,డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాపు సంఘం అధ్యక్షులు,ప్రముఖ వ్యాపారవేత్త, జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు ను ఆయన స్వగృహానికి వెళ్ళి అడగ్గా, తక్షణమే డాక్టర్ చల్లా స్పందించి వారికి 5 వేల రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది, అలాగే పేషెంట్ కు మెరుగైన వైద్యం చెయ్యమని వైద్యులను ఫోన్ లో రిక్వెస్ట్ చేసినారు. అలాగే ఏదైన అవసరం అయితే మీకు అండగా ఉంటానని డాక్టర్ చల్లా వారికి ధైర్యం చెప్పి భరోసా ఇచ్చినారు.ఇలాగే ఎస్సీ పేటలో ఎవరికైన ఆపద వస్తె నేను ఎళ్ళ వేళల సాయం చేస్తానని వారికి డాక్టర్ చల్లా హామీ ఇచ్చినారు.ఆపదలో ఉన్నాం ఆదుకోండి అని అడగ్గానే సాయం చేసిన దేవుడు డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు అని ఎస్సీ పేట మహిళలు ఆయనకు ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో కొండేపూడి దుర్గ, అయితా విద్యమ్మ, దేవరపల్లి బాపనమ్మ, సాక భారతి, గూటం మేరి తదితరులు పాల్గొన్నారు.

# ఉయ్యూరులో డయేరియా పరిస్థితిపై ఇన్‌చార్జి జిల్లా కలెక్టర్ ఎం. నవీన్ ఆకస్మిక తనిఖీలు

**ఉయ్యూరు, ఆగస్టు 23:(మీ వార్త ప్రతినిధి)**

రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి -- సానిటేషన్ చర్యలను మరింత ముమ్మరం చేయాలనిఆదేశం,ఉయ్యూరు పట్టణంలో డయేరియా లక్షణాలతో బాధపడుతున్న ప్రజలకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించేందుకు, అలాగే అత్యధికంగా కేసులు నమోదైన 5వ వార్డులో చేపడుతున్న వైద్య, పారిశుద్ధ్య చర్యలను సమీక్షించేందుకు కృష్ణా జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ శ్రీ ఎం. నవీన్ ఆదివారం ఉయ్యూరులో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు.

మొదటగా ఉయ్యూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సీహెచ్‌సీ)ను సందర్శించిన ఇన్‌చార్జి కలెక్టర్, డయేరియా లక్షణాలతో చికిత్స పొందుతున్న రోగుల ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీసి, అవసరమైన మందులు, వైద్య సిబ్బంది, తాగునీరు, పరిశుభ్రత తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా వైద్య అధికారులు మాట్లాడుతూ, డయేరియా లక్షణాలతో మొత్తం 23 మంది రోగులు ఆసుపత్రిలో చేరగా, వారిలో 9 మంది కోలుకుని డిశ్చార్జ్ అయ్యారని తెలిపారు. ప్రస్తుతం చికిత్స పొందుతున్న రోగులందరూ స్థిరమైన ఆరోగ్య పరిస్థితిలో ఉన్నారని, అవసరమైన వైద్య సేవలు నిరంతరం అందిస్తున్నామని వివరించారు. అనంతరం ఇన్‌చార్జి కలెక్టర్ ఉయ్యూరు పట్టణంలోని 5వ వార్డు ప్రాంతాన్ని సందర్శించి, అక్కడ జరుగుతున్న పారిశుద్ధ్య కార్యక్రమాలను పరిశీలించారు. మురుగునీటి పారుదల, చెత్త తొలగింపు, డ్రైన్ల శుభ్రపరిచే పనులు, క్లోరినేషన్ వంటి చర్యలను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.



అలాగే 5వ వార్డులో ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని సందర్శించిన ఆయన, ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఇంటిని సందర్శించి ప్రజల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించాలని, అవసరమైన వారికి తక్షణమే వైద్య సేవలు అందించాలని, తాగునీటి పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు.

డయేరియా వ్యాప్తి నివారణకు వైద్య, మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖలు సమన్వయంతో పనిచేసి పారిశుద్ధ్య చర్యలను మరింత పటిష్టంగా అమలు చేయాలని ఇన్‌చార్జి కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

# తల్లిదండ్రులను పిల్లలు జాగ్రత్తగా చూసుకోవాలి

తల్లిదండ్రులపై పిల్లల నిర్లక్ష్యం వల్లే అనాధ ఆశ్రమాలు :
సీనియర్ పాత్రికేయుడు సుందరనీడి లక్ష్మయ్య

**తాడేపల్లిగూడెం ఆగస్టు 24 (మీ వార్త ప్రతినిధి)** వయస్సు మళ్లిన తల్లిదండ్రులపై పిల్లలు నిర్లక్ష్యం చేయడం వల్లే అనాధాశ్రమాలు వెలిశాయని, ఇకనుండి అయినా పిల్లలు తమ తల్లిదండ్రులను జాగ్రత్తగా చూసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని సీనియర్ పాత్రికేయుడు సుందరనీడి లక్ష్మయ్య అన్నారు. సోమవారం ఆయన తన 69వ పుట్టినరోజు సందర్భంగా పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం పట్టణంలోని పడాల వృద్ధాశ్రమంలో వృద్ధుల మధ్య లక్ష్మయ్య జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా వృద్ధులకు పండ్లు పంపిణీ చేసి వారి ఆశీస్సులు తీసుకున్నారు.అనంతరం వృద్ధులకు అన్నదానం చేశారు. లక్ష్మయ్య మాట్లాడుతూ కుటుంబ వ్యవస్థకు, సాంప్రదాయాలకు మన భారతదేశం ప్రశిద్ధి



# కార్యాలయాల్లో ప్రతి ఉద్యోగి భద్రతకు,గౌరవానికి ప్రాధాన్యమివ్వాలి

న్యాయవాది బిస్నా చంద్రన్

**తాడేపల్లిగూడెం ఆగస్టు 24 (మీ వార్త ప్రతినిధి)**

కార్యాలయాల్లో ప్రతి ఉద్యోగి గౌరవానికి, భద్రతకు ప్రాధాన్యమివ్వాలని న్యాయవాది బిస్నా చంద్రన్ సూచించారు. ఏపీ నిట్ లోని ఉమెన్ గ్రీవెన్స్ సెల్ ఆధ్వర్యంలో లైంగిక వేధింపుల నిరోధక చట్టంపై బోధన, బోధనేతర సిబ్బందికి సోమవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన న్యాయవాది బిస్నా చంద్రన్ మాట్లాడుతూ కార్యాలయాల్లో లైంగిక వేధింపులు మహిళల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీయడమే కాకుండా, ఆరోగ్యకరమైన పని వాతావరణానికి విఘాతం కలిగిస్తాయని తెలిపారు.మహిళలు, ఉద్యోగులు తమకు ఎదురయ్యే వేధింపులపై మౌనం వహించకుండా చట్టపరంగా అందుబాటులో ఉన్న మార్గాలను వినియోగించుకోవాలని సూచించారు. లైంగిక వేధింపుల నిరోధక చట్టం ప్రకారం కార్యాలయాల్లో సురక్షితమైన, గౌరవప్రదమైన వాతావరణాన్ని కల్పించడం యాజమాన్యాల బాధ్యత అని తెలిపారు. వేధింపుల స్వభావం, ఫిర్యాదు చేసే విధానం, ఫిర్యాదుల పరిష్కారానికి సంబంధించిన నిబంధనలపై సిబ్బందికి అవగాహన ఉండాలన్నారు. బాధితులు తమ సమస్యలను వెల్లడించేందుకు భయపడాల్సిన అవసరం లేదని, ఫిర్యాదుదారుల గోప్యతను కాపాడుతూ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకునే వ్యవస్థలు ఉన్నాయని చెప్పారు. పురుషులు, మహిళలు అనే తేడా లేకుండా ప్రతి ఉద్యోగి చట్టంలోని నిబంధనలు, తమ హక్కులు, బాధ్యతలను తెలుసుకోవాలని సూచించారు. కార్యాలయాల్లో పరస్పరం గౌరవించుకోవడం, వృత్తిపరమైన ప్రవర్తనను పాటించడం ద్వారా ఆరోగ్యకరమైన పని వాతావరణాన్ని నిర్మించవచ్చని బిస్నా చంద్రన్ వివరించారు. ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా వ్యవహరించిన ఆచార్యులు డాక్టర్ ప్రత్యూష జయంతి మాట్లాడుతూ సిబ్బందిలో అవగాహన పెంచేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ముందుగా బిస్నా చంద్రన్ బోధన, బోధనేతర సిబ్బంది సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి, డీన్లు డాక్టర్ జి.రవి కిరణ్ శాస్త్రి, డాక్టర్ వి.సందీప్, డాక్టర్ ఎన్.జయరామ్, డాక్టర్ హిమబిందు, పలువురు అసోసియేట్ డీన్లు, విభాగాధిపతులు, ఆచార్యులు పాల్గొన్నారు.





## శాసనసభ ఎస్సీ కులాల సంక్షేమ కమిటీ తొలి భేటీ

**కరీంనగర్ :** దళితుల సంక్షేమంపై చర్చహైదరాబాద్ లోని తెలంగాణ శాసనసభ స్పీకర్ ఛాంబర్ అసెంబ్లీ భవనంలో సోమవారం షెడ్యూల్ కులాల సంక్షేమ కమిటీ తొలి సమావేశం జరిగింది. శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసన మండలి స్పీకర్ గుత్తా సుఖేందర్ రెడ్డి సమక్షంలో జరిగిన ఈ సమావేశానికి కమిటీ చైర్మన్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అధ్యక్షత వహించారు. రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు తర్వాత సంక్షేమ పథకాల ప్రభావంపై సమీక్ష చేపట్టాలని సభ్యులు సూచించారు. ఎస్సీ వర్గాలకు ప్రభుత్వం అమలు చేస్తున్న విద్య, ఉపాధి, గృహ, భూ పంపిణీ, ఆర్థిక అభివృద్ధి పథకాల అమలుపై చర్చ జరిగింది. ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల వినియోగం, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన, గురుకులాలు, హాస్టళ్ల నిర్వహణపై ప్రత్యేక అధ్యయనం చేయాలని సమావేశం అభిప్రాయపడింది. ఎస్సీలకు సంబంధించిన భూ సమస్యలు, అట్రాసిటీ కేసులు, విద్యా అవకాశాలు, ఉపాధి కల్పన వంటి అంశాలపై జిల్లా స్థాయి సమీక్షలు నిర్వహించాలని సమావేశం ప్రతిపాదించింది. ప్రభుత్వ శాఖల అధికారులు, సంక్షేమ శాఖల నుంచి సమగ్ర వివరాలు తీసుకుని, అవసరమైతే జిల్లాల పర్యటనలు చేపట్టాలని సభ్యులు కోరారు.ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, మందుల సామెల్, ఎడ్మ బొజ్జు, కేఆర్ నాగరాజు, కె.మాణిక్ రావు, విజయుడు, కౌన్సిల్ సభ్యులు పింగిళి శ్రీపాల్ రెడ్డి, బస్వరాజు సారయ్యతోపాటు ఆయా సభల అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను ప్రాధాన్యతగా తీసుకుని పరిష్కరించాలి

**జయశంకర్ భూపాలపల్లి :** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ అధికారులను ఆదేశించారు. ?సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి 27 దరఖాస్తులను స్వీకరించారు. ?ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులు ప్రాధాన్యతగా తీసుకుని పరిష్కరించాలని ఆదేశించారు. ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి జాప్యానికి తావులేకుండా పరిష్కరించి పోర్టల్ లో నమోదు చేయాలని సూచించారు. ప్రజల సమస్యల పట్ల అధికారులు స్పందిస్తూ, వినతులను పరిష్కరించాలని సూచించారు. ?ఈ కార్యక్రమంలో అదనపు స్థానిక సంస్థల కలెక్టర్ విజయలక్ష్మి, డిఆర్వో వసంత కుమారి, ఆర్డిఓ హరికృష్ణ, శిక్షణా డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గుంతలమయమైన ప్రధాన రహదారి

**మిర్యాలగూడ :** పట్టణంలోని ఈదులగూడ చౌరస్తా వద్ద ప్రధాన రహదారి గుంతలమయంగా మారడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారిపై ఏర్పడిన భారీ గుంతల్లో కొద్దిపాటి వర్షానికే నీరు నిలిచిపోవడంతో గుంతలు కనిపించకుండా పోతున్నాయి. దీంతో మలుపు వద్ద ప్రమాదాల ముప్పు మరింత పెరిగిందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ మార్గంలో నిత్యం అధిక సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుండటంతో రహదారి పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారింది. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు గుంతలను తప్పించుకునే క్రమంలో ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు.సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ప్రధాన రహదారిపై ఉన్న గుంతలను శాశ్వతంగా పూడ్చడంతో పాటు, ప్రమాదకరమైన మలుపు వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి, అవసరమైన రహదారి భద్రతా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## 22ఏపై ప్రభుత్వమే చిత్తశుద్ధితో వుంది కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి




**కరీంనగర్ :** 22ఏ భూముల సమస్యను పరిష్కరించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ మంత్రి అధికారులతో సమీక్షించి సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారని తెలిపారు. కలెక్టర్, రెవెన్యూ అధికారులు విచారణ జరుపుతున్నందున 22ఏ పరిధిలో ఉన్న వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ప్రభుత్వం సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటుండగా ప్రతిపక్షాలు ధర్నాలు, ఆందోళనల పేరుతో రాజకీయ లబ్ధి పొందాలని చూడటం విడ్డూరమన్నారు. గత బీఆర్ఎస్ పాలనలో ధరణి పేరుతో ప్రజలను ఇబ్బందులకు గురిచేసి భూదందాలకు పాల్పడ్డారని ఆరోపించారు. 22ఏ బాధితుల పక్షాన ప్రభుత్వం

## ల్యాబ్ టెక్నీషియన్ రామ శివ కుటుంబానికి ల్యాబ్ అసోసియేషన్ ఆర్థిక సాయం



**అమలాపురం,మీ వార్త ప్రతినిధి,ఆగస్టు 24**

ఇటీవల మృతి చెందిన ల్యాబ్ టెక్నీషియన్ మట్టపర్తి రామ శివ కుటుంబానికి కోనసీమ మెడికల్ ల్యాబొరేటరీ అసోసియేషన్ అండగా నిలిచింది. రామ శివ మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ, ఆయన కుటుంబానికి తమ వంతు సహాయం అందించేందుకు అసోసియేషన్ సభ్యులు ముందుకొచ్చారు.

అసోసియేషన్ అధ్యక్షులు ముత్తాబత్తుల ప్రమోద్ కుమార్, సెక్రటరీ కాండ్రేగుల సోమేష్ ఆధ్వర్యంలో సోమవారం అంబాజీపేట మండలం పోతాయలంక గ్రామంలోని రామ శివ స్వగృహానికి సభ్యులు వెళ్లారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు సమకూర్చిన సుమారు రూ.80 వేల ఆర్థిక సహాయాన్ని రామ శివ తల్లిదండ్రులకు అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ రామ శివ మృతి తమను తీవ్రంగా కలిచివేసిందని, ఆయన కుటుంబానికి ఈ కష్ట సమయంలో అసోసియేషన్ సభ్యులు అండగా ఉంటారని తెలిపారు. కుటుంబ సభ్యులకు ఆర్థికంగా కొంతైనా తోడ్పాటు అందించాలనే ఉద్దేశంతో సభ్యులంతా కలిసి ఈ మొత్తాన్ని సమకూర్చినట్లు పేర్కొన్నారు. రామ శివ ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని వారు ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో రాయుడు శంకర్, మోసుగంటి శ్రీకృష్ణ, యనమదల వెంకటరమణ, ఎన్. కృష్ణ ప్రసాద్, బి. శ్రీనివాస్, డి. ప్రసాద్, త్రినాథ్, వీరబాబు, జయరామ్, బన్నీ తదితర అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## కృత్తివెన్ను మండలం మునిపెడ పంచాయితీ "రెండేళ్ళ నమ్మకం "



**కృత్తివెన్ను ఆగస్టు 24(మీ వార్త ప్రతినిధి)** సోమవారం నాడు కృత్తివెన్ను మండలం మునిపెడ పంచాయితీ లో(బూత్ నెం,171,బూత్ నెం,172)లో యూనిట్ 32 రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "రెండేళ్ళ నమ్మకం " కార్యక్రమంలో బాగంగా ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం లో "శాసన సభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ గారి ఆదేశాలమేరకు " తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు పిన్నెంటి రత్తయ్య,దాసరి ఆదినారాయణ,పాలపర్తి రాజేష్, గుమ్మళ్ళ రఘు, కాకర బాలశౌరి, తోట జయబాబు,యిల్లారి సుబ్బారావు,దాసరి మురళి,గంటా బాలమరళీకృష్ణ,కాకర మోహన్ రావు ,జే వి ఆర్ , యంగళ పెంటయ్య,కార్య కర్తలు మరియు గ్రామస్తులు పాల్గొని ప్రతి ఇంటిని సందర్శించి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలు గురించి వివరిస్తూ త్వరలో జరిగే స్థానిక సంస్థలు ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించుకుని శాసన సభ్యులకు బహుమతిగా ఇచ్చి గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని కోరారు

## జ్ఞానజ్యోతి పునాది అభ్యసన 5వ రోజు శిక్షణ కార్యక్రమం..

**పోలవరం మీ వార్త ఆగస్టు 24** పోలవరం మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలకు జ్ఞానజ్యోతి 120 రోజుల సర్టిఫికేట్ కోర్సు రెండో సంవత్సరం శిక్షణలో భాగంగా 5వ రోజు శిక్షణా కార్యక్రమం పోలవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కొనసాగింది. ఈ సందర్భంగా ఆరోగ్యం--పోషణ, పిల్లల రక్షణ, స్వీయ గుర్తింపు--సంరక్షణ, లింగ సమానత్వం వంటి అంశాలపై అంగన్వాడీ కార్యకర్తలకు అవగాహన కల్పించారు.

ఎంఈఓ పర్యవేక్షణలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఈ. మాధవి, ఉపాధ్యాయులు ఎం. సర్వేశ్వర అయ్యప్ప, వి. సీతారత్నం రిసోర్స్ పర్సన్లుగా శిక్షణ అందించారు. శిక్షణా తరగతులను సీడీపీఓ శ్రీమతి సరళ సందర్శించి కార్యక్రమాన్ని పరిశీలించారు. అంగన్వాడీ కార్యకర్తలు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## తాడేపల్లిగూడెంలో రూ. 35 కోట్లతో పట్టణ అభివృద్ధి : కమిషనర్ ఎం.ఏసుబాబు




**తాడేపల్లిగూడెం ఆగస్టు 24 (మీ వార్త ప్రతినిధి)** తాడేపల్లిగూడెం పట్టణాభివృద్ధికి రూ.35కోట్లను ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మంజూరు చేయించారని మున్సిపల్ కమిషనర్ ఎం.ఏసుబాబు తెలిపారు.సోమవారం తాడేపల్లిగూడెం మున్సిపల్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ రూ.32కోట్లతో రోడ్లు,రూ.కోటిన్నరతో పార్కులు అభివృద్ధి,మరో రూ.కోటిన్నర డివైడర్లను విస్తరించనున్నట్లు వివరించారు. యుఐడిఎఫ్ లో రోడ్లు, డ్రైన్లు నిర్మాణానికి మరో రూ.40కోట్లు మంజూరు లభించిందని,త్వరలోనే పనులు ప్రారంభిస్తామని తెలిపారు.

Edited Printed Published & Owned by U. SHEKHAR. And Printed at Mani Raghava Printers, #A-20, Vambay Colony, Hyderabad, Rajendranagar, Rangareddy, Telangana.
Published at Manikanta Publications, H.No. 3-67/3/66, Netaji Nagar, Nallagandla, Serilingampally, Rangareddy (Dist), Telangana, EDITOR U.SHEKHAR, RNI. NO. TEL/2018/77112

# పంటల నుంచి ప్రాజెక్టుల దాకా...

పల్లె పల్లెన పొన్నం అన్న పల్లెల్లో ప్రజాపాలన...

అడుగడుగునా ప్రజల ఆశీర్వాదం...

విజయవంతంగా కొనసాగుతున్న కార్యక్రమం..

చిగురుమామిడి మండలంలో ఐదు గ్రామాల్లో మంత్రి పర్యటన...

ప్రజల సమస్యలపై అక్కడికక్కడే స్పందన..

అభివృద్ధి, సంక్షేమంపై ప్రత్యేక దృష్టి..

నూతన ఒరవడికి శ్రీకారం చుట్టిన మంత్రి పొన్నం ప్రభాకర్....

**చిగురుమామిడి ఆగస్టు 24 (మీ వార్త విలేకరి):** రైతు పొలంలో పంట నుంచి భారీ సాగునీటి ప్రాజెక్టు వరకు.. గ్రామంలోని విద్యుత్ సమస్య నుంచి ఇంటింటి సంక్షేమ పథకాల వరకు.. ప్రజల అవసరాలను నేరుగా తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకునే లక్ష్యంతో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేపట్టిన 'పల్లె పల్లెకు పొన్నం అన్న--పల్లె పల్లెలో ప్రజా పాలన' కార్యక్రమం చిగురుమామిడి మండలంలో ప్రత్యేకతను చాటుకుంది. సోమవారం కొండాపూర్, నవాబుపేట, ఇందుర్తి, ఓగులాపూర్, గునుకులపల్లి గ్రామాల్లో మంత్రి విస్తృతంగా పర్యటించారు. ప్రతి గ్రామంలో ప్రజలతో నేరుగా మాట్లాడి సమస్యలను తెలుసుకోవడంతో పాటు.. అధికారులతో సమీక్ష నిర్వహించి పరిష్కారానికి ఆదేశాలు, అభివృద్ధి పనులకు హామీలు ఇచ్చారు.

**గౌరవెల్లి పూర్తితో హుస్నాబాద్‌కు జలభరోసా...**

కొండాపూర్‌లో మంత్రి మాట్లాడుతూ ప్రతిష్టాత్మక గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తి చేసి హుస్నాబాద్ నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేయడమే తన ప్రధాన లక్ష్యమన్నారు. ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియ వేగంగా కొనసాగుతోందని తెలిపారు. భూసేకరణ కోసం ప్రభుత్వం రూ.250 కోట్ల నిధులు మంజూరు చేసిందని, మూడు జిల్లాల కలెక్టర్లు ఈ ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారించి ముందుకు తీసుకెళు _న్నారని చెప్పారు...

గౌరవెల్లి కాల్వల నిర్మాణానికి రైతులు సహకరించాలని మంత్రి కోరారు. భూసేకరణ ప్రక్రియ సాఫీగా పూర్తయితే భూములు సేకరించిన వెంటనే అర్హులైన రైతులకు పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, సాగునీటి శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి విషయంలో ప్రత్యేక చొరవ చూపుతున్నారని తెలిపారు...

ప్రతి ఇంటికీ ఇంకుడు గుంత.. ప్రతి పొలానికీ ఫామ్‌పాండ్...

నీటి సంరక్షణకు ప్రజల భాగస్వామ్యం తప్పనిసరి అని మంత్రి స్పష్టం చేశారు. వర్షపు నీటిని వృథాగా పోనివ్వకుండా ప్రతి ఇంట్లో ఇంకుడు గుంత నిర్మించుకోవాలని సూచించారు. నవాబుపేట గ్రామం ఇంకుడు గుంతల నిర్మాణంలో రాష్ట్రంలోనే నంబర్‌వన్‌గా నిలవాలని పిలుపునిచ్చారు...

గునుకులపల్లిలో రైతులు తమ పొలాల్లో ఫామ్‌పాండ్లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. వర్షపు నీటిని భూమిలోకి ఇంకింపజేయడం ద్వారా భూగర్భ జలాలను పెంచుకోవచ్చుని, తద్వారా బావులు, బోర్లలో నీటి లభ్యత మెరుగుపడుతుందని వివరించారు...

**ఆయిల్‌ఫామ్ వైపు రైతుల ఆసక్తి....**

వ్యవసాయంలో మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందని మంత్రి సూచించారు. ఒకే సంప్రదాయ పంటపై ఆధారపడకుండా ఆరుతడి, ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని కోరారు. ఆయిల్‌ఫామ్, నువ్వులు, ఆముదాలు, మొక్కజొన్న, వేరుశనగ వంటి పంటల సాగుపై దృష్టి పెట్టాలని సూచించారు...

ముఖ్యంగా ఇందుర్తి గ్రామంలో మంత్రి పిలుపుకు రైతుల నుంచి సానుకూల స్పందన లభించింది. దాదాపు 100 ఎకరాల్లో ఆయిల్‌ఫామ్ సాగు చేపట్టేందుకు రైతులు ముందుకు రావడం విశేషంగా నిలిచింది. ఆయిల్‌ఫామ్ సాగుతో ఎకరాకు సుమారు రూ.1.50 లక్షల వరకు ఆదాయం పొందే అవకాశం ఉందని మంత్రి తెలిపారు. రైతుల ఆసక్తిని అభినందిస్తూ సాగు విస్తరణకు అవసరమైన ప్రోత్సాహం అందేలా చూడాలని అధికారులను సూచించారు...




**విద్యుత్ సమస్యపై తక్షణ స్పందన...**

నవాబుపేటలో గ్రామస్తులు విద్యుత్ సమస్యను మంత్రి దృష్టికి తీసుకురాగా.. ఆయన వెంటనే స్పందించారు. సంబంధిత విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి గ్రామంలో సమస్యను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలిగేలా అధికారులు నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని స్పష్టం చేశారు...

కొండాపూర్‌లోనూ విద్యుత్ సమస్యపై ప్రజలు ఫిర్యాదు చేయగా.. అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజల సమస్యలను కేవలం వినడమే కాకుండా వాటి పరిష్కారానికి యంత్రాంగాన్ని కదిలించడమే కార్యక్రమం ఉద్దేశమని మంత్రి పేర్కొన్నారు...

**గ్రామానికో అభివృద్ధి హామీ...**

ఐదు గ్రామాల పర్యటనలో ఆయా ప్రాంతాల అవసరాలను బట్టి మంత్రి ప్రత్యేక హామీలు ఇచ్చారు...

గునుకులపల్లి గ్రామంలో సబ్ మార్కెట్ యార్డు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని, అంగన్‌వాడీ కేంద్రం మంజూరు చేయిస్తానని తెలిపారు. వివో బిల్డింగ్ నిర్మాణానికి కూడా చర్యలు తీసుకుంటామన్నారు...

ఓగులాపూర్లో చెక్‌డ్యామ్ నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గతంలో తోటపల్లి రిజర్వాయర్ నిర్మాణం కోసం సేకరించిన భూముల అంశాన్ని రైతులతో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ముంపునకు గురైన భూముల్లో పండించిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు...

కొండాపూర్లో గ్రామాభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తానని తెలిపారు. విద్య, వైద్యం, అంగన్‌వాడీ సేవలను ప్రజలు పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు...

నవాబుపేటను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని చెప్పారు...

ఇందుర్తిలో గ్రామ సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని, రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లాలని సూచించారు...

**ఇందిరమ్మ ఇళ్లకు ప్రాధాన్యం...**

ఇల్లు లేని పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల ద్వారా చేయూత అందిస్తున్నామని మంత్రి తెలిపారు. గుడిసెల్లో నివసిస్తున్న వారికి మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు...

కొండాపూర్‌లో ఇప్పటికే 16 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా.. గుడిసెల్లో నివసిస్తున్న ఐదుగురికి మంత్రి మంజూరు పత్రాలు అందించారు. గుడాల భాగ్య నిర్మించుకున్న నూతన ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించారు. రూ.20 లక్షల వ్యయంతో నిర్మించనున్న మహిళా సంఘాల భవనానికి శంకుస్థాపన చేశారు. పశువులకు ఉచిత గర్భకోశ వ్యాధుల నివారణ శిబిరాన్ని కూడా ప్రారంభించారు...

నవాబుపేటలో 21, ఇందుర్తిలో 32, గునుకులపల్లిలో 36, ఓగులాపూర్‌లో 8 ఇందిరమ్మ ఇళ్లు ఇప్పటికే మంజూరయ్యాయి. రెండో దశలో మరిన్ని ఇళ్లు మంజూరు కానున్నాయని అధికారులు తెలిపారు...

**సంక్షేమ పథకాలతో వేల కుటుంబాలకు ప్రయోజనం..**

ఐదు గ్రామాల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు అందుతున్న ప్రయోజనాలను అధికారులు మంత్రి సమక్షంలో వివరించారు...

కొండాపూర్‌లో 573 మంది రైతులకు రైతుభరోసా కింద




రూ.2.30 కోట్లు, 284 మంది రైతులకు రైతు రుణమాఫీ కింద రూ.2.03 కోట్ల ప్రయోజనం కలిగింది. 362 మంది పింఛన్‌దారులకు ప్రతి నెల రూ.8.27 లక్షు అందుతున్నాయి...

నవాబుపేటలో 1,143 మంది రైతులకు రైతుభరోసా కింద రూ.6.90 కోట్లు, 452 మంది రైతులకు రైతు రుణమాఫీ కింద రూ.4.09 కోట్ల ప్రయోజనం కలిగింది. 519 మందికి సామాజిక భద్రత పింఛన్లు అందుతున్నాయి...

ఇందుర్తిలో 1,249 మంది రైతులకు రైతుభరోసా కింద రూ.8.06 కోట్లు, 532 మంది రైతులకు రైతు రుణమాఫీ కింద రూ.4.38 కోట్ల ప్రయోజనం కలిగింది. 862 మంది పింఛన్‌దారులకు ప్రతి నెల రూ.19.61 లక్షలు పంపిణీ చేస్తున్నారు..

ఓగులాపూర్‌లో రైతుభరోసా కింద 100 మంది రైతులకు రూ.9.67 లక్షలు, రైతు రుణమాఫీ కింద 53 మందికి రూ.42.54 లక్షల ప్రయోజనం కలిగింది. గృహజ్యోతి పథకం కింద 283 కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందుతోంది..

గునుకులపల్లిలో 330 మంది రైతులకు రైతుభరోసా కింద రూ.1.86 కోట్లు, 101 మంది రైతులకు రైతు రుణమాఫీ కింద రూ.91.41 లక్షల ప్రయోజనం కలిగింది. ఏడు మంది సన్న రకం ధాన్యం రైతులకు రూ.91 వేల ప్రోత్సాహకం అందించారు.

**ప్రజల వినతులకు ప్రాధాన్యం**

ప్రతి గ్రామంలో మంత్రి ప్రజల నుంచి వ్యక్తిగత, సామాజిక సమస్యలపై వినతిపత్రాలను స్వీకరించారు. భూములు, విద్యుత్, ఇళ్లు, పింఛన్లు, రేషన్ కార్డులు, మౌలిక వసతులు తదితర సమస్యలను ప్రజలు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. సంబంధిత అధికారులతో మాట్లాడిన మంత్రి సమస్యలను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.

**ఐదు గ్రామాలు.. ఒకే లక్ష్యం**

చిగురుమామిడి మండలంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటనలో అభివృద్ధి, వ్యవసాయం, నీటి సంరక్షణ, విద్యుత్, సంక్షేమం, మౌలిక వసతులు ప్రధాన అంశాలుగా నిలిచాయి. ప్రతి గ్రామానికి ఉన్న ప్రత్యేక సమస్యను గుర్తించి.. దానికి అనుగుణంగా పరిష్కార దిశను చూపించడం కార్యక్రమానికి ప్రత్యేకతను తీసుకొచ్చింది.

గౌరవెల్లి ద్వారా సాగునీటి భరోసా..
ఆయిల్‌ఫామ్ ద్వారా రైతు ఆదాయం..
ఇరుడు గుంతల ద్వారా భూగర్భ జలాల పరిరక్షణ..
ఇందిరమ్మ ఇళ్ల ద్వారా పేదలకు సొంతింటి భరోసా..
ప్రజల సమస్యలకు అక్కడికక్కడే స్పందన..

ఇలా పంట నుంచి ప్రాజెక్టుల దాకా.. పల్లె అవసరాలన్నింటినీ ఒకే వేదికపైకి తీసుకొచ్చిన మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటనకు చిగురుమామిడి మండలంలో ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమాల్లో ఆర్డీవో షర్మిల, డీపీవో జగదీశ్వర్, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, సంబంధిత గ్రామాల సర్పంచులు, తహసీల్దార్ కనకయ్య, ఎంపీడీవో రామ్మోహనాచారి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్ర గవర్నర్ శ్రీ అబ్దుల్ నజీర్ ఘన స్వాగతం

పెదన ఎమ్మెల్యే కాగిత

**ఏలూరు ఆగస్టు 24(మీ వార్త ప్రతినిధి)** ఏలూరు జిల్లా పర్యటనలో భాగంగా భారత ఉపరాష్ట్రపతి శ్రీ సి.పీ. రాధాకృష్ణన్ గారు సోమవారం గన్నవరం ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ శ్రీ అబ్దుల్ నజీర్ గారు, మంత్రి శ్రీ నారా లోకేష్ , రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి పెదన శాసనసభ్యులు శ్రీ కాగిత కృష్ణ ప్రసాద్ ఘన స్వాగతం పలికారు.ముందుగా గవర్నర్ శ్రీ అబ్దుల్ నజీర్ గారిని, మంత్రి శ్రీ నారా లోకేష్ గారిని ఎమ్మెల్యే శ్రీ కాగిత కృష్ణ ప్రసాద్ గారు మర్యాదపూర్వకంగా కలిశారు.ప్రత్యేక విమానంలో గన్నవరం ఎయిర్‌పోర్టుకు చేరుకున్న ఉపరాష్ట్రపతి శ్రీ సి.పీ. రాధాకృష్ణన్ గారికి ఎమ్మెల్యే శ్రీ కాగిత కృష్ణ ప్రసాద్ గారు, సహచర ఎమ్మెల్యేలతో కలిసి పెదన కలంకారి శాలువాతో ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీ కొలుసు పార్థసారథి గారితో పాటు ఎమ్మెల్యేలు శ్రీ యార్లగడ్డ వెంకట్రావు , శ్రీ బోడె ప్రసాద్ , శ్రీ వెనిగండ్ల రాము , శ్రీ వర్ల కుమార్ రాజా, ఎమ్మెల్సీలు శ్రీమతి పంచుమర్తి అనురాధ , శ్రీ ఆలపాటి రాజా తదితరులు పాల్గొన్నారు.

## కోదండరామపురం పాఠశాలలో ఘనంగా గడ్డం రుద్రాంశ్ పుట్టినరోజు వేడుకలు:

**విద్యార్థులకు స్నాక్స్, వాటర్ గ్లాసుల పంపిణీ**

**కోదాడ :** కోదాడ నియోజకవర్గ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గడ్డం అంజి కుమారుడు గడ్డం రుద్రాంశ్ పుట్టినరోజు వేడుకలు మునగాల మండలం కోదండరామపురం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సోమవారం ఉదయం ఘనంగా జరిగాయి.ఈ సందర్భం గా పాఠశాలలోని ప్రాథమిక విభాగానికి చెందిన విద్యార్థులతో పాటు, అంగన్‌వాడీ కేంద్రం పిల్లలకు రుద్రాంశ్ తన చేతుల మీదుగా చాక్లెట్లు, స్నాక్స్ బాక్సులు, మరియు వాటర్ గ్లాసులను పంపిణీ చేశారు. తోటి విద్యార్థులకు ఈ కానుకలను అందజేసి, పుట్టినరోజు ఆనందాన్ని పంచుకున్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులకు కూడా స్నాక్స్ అందజేసి, వారి నుంచి రుద్రాంశ్ ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, పిల్లలు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలి కలెక్టర్ చిత్రా మిశ్రా

**కరీంనగర్ :** ప్రజావాణి దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, డీఆర్ఓ స్వామి, ఇతర ఉన్నత అధికారులతో కలిసి దరఖాస్తులు స్వీకరించారు. ప్రజావాణి కి మొత్తం 193 దరఖాస్తులు వచ్చాయి. అత్యధికంగా నగరపాలికకు 58, గృహ నిర్మాణ శాఖకు 42 దరఖాస్తులు వచ్చినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. సీఎం క్యాంపు కార్యాలయం, సీఎస్ ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి సారించారన్నారు. ఎప్పటికప్పుడు లాగిన్ లో పరిష్కరించిన దరఖాస్తులను అప్డేట్ చేయాలన్నారు. మేజర్ ఇబ్బందులు ఎదురైతే ఉన్నతాధికారులను సంప్రదించి దరఖాస్తులను పరిష్కరించాలని పేర్కొన్నారు. సమావేశంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## దేవస్థానం ఆదాయం పై వివరణ



జంగారెడ్డిగూడెం, ఆగస్టు 24 ( మీ వార్త ప్రతినిధి ) పారిజాతగిరి షాప్స్, కొబ్బరి చెక్కలు బహిరంగ వేలం పాటలు ద్వారావచ్చిన ఆదాయం 7,72,000/ రూ గోకుల తిరుమల పారిజాత గిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం జంగారెడ్డిగూడెం ఏలూరు జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ వారి ఈఓ టీ లక్ష్మి పర్యవేక్షణలో, ఆలయ ధర్మకర్తలమండలి చైర్మన్ అల్లూరి రామకృష్ణ, కొప్పుల నాగసురేంద్ర, అన్నప్రగధ విరారఘవరావు, మరియు ఆలయ ఈఓ సమక్షంలో ఒక సంవత్సరం కాలం షాపులు లీజు, కొబ్బరి చెక్కలు పోగుచేసిన హక్కును బహిరంగ వేలం పాట ద్వారా పాడుకున్న భక్తులు క్రిందటి సంవత్సరం 90,000=00మాత్రమే ఈ సంవత్సరం కొబ్బరి చెక్కలు, ఈ సంవత్సరాలనుండి 5,86,000=00 రూపాయలు సి ఏ చ్ వై బాబ్జి గారు( తుని )హెచ్చు పాటదారుడుగా హక్కును పొందినారు.,జంగారెడ్డిగూడెం నకు చెందిన హో?లుబోయిన సత్యనారాయణ షాప్స్ లీజు ఒక సంవత్సరా కాలం 1,86,000=00రూపాయలు హెచ్చు పాటదారుడు గా హక్కును పొందిన్నారు అని ఆలయ కార్యనిర్వాహణ అధికారి మాట్లాడుతూ గత సంవత్సరానుండి రెండూ పాటలు షాప్స్, కొబ్బరి చెక్కలు 2,00,000 మాత్రమే ఈ సంవత్సరాల నుండి ఏడు శనివారలు గిరి ప్రదక్షిణ, దీక్షలు భక్తులు పెరిగిన్నారు ఆదాయం 7,72,000=00 పెరిగినట్లు ఈఓ మనికల రాంబాబు తెలిపారు.

## ఏఈ నూకరాజు కుటుంబం ఆత్మహత్య ఘటనపై సమగ్ర దర్యాప్తు చేయాలి

అమలాపురం,మీ వార్త ప్రతినిధి,ఆగస్టు 24



ఏఈ నూకరాజు కుటుంబం ఆత్మహత్య ఘటనపై సమగ్ర దర్యాప్తు చేపట్టి, ఘటనకు కారణమైన నిందితుడు సాధిక్ ఖాన్‌ను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ అయినవిల్లి మండల బీజేపీ నాయకులు సోమవారం పోలీసులను కోరారు. ఈ మేరకు మండల బీజేపీ అధ్యక్షులు యనమదల వెంకటరమణ ఆధ్వర్యంలో నాయకులు అయినవిల్లి పోలీస్ స్టేషన్‌లో మరియు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సరోవర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ ఏఈ నూకరాజు కుటుంబం ఆత్మహత్యకు దారితీసిన పరిస్థితులపై పోలీసులు అన్ని కోణాల్లో సమగ్రంగా దర్యాప్తు చేయాలని కోరారు. ఘటన వెనుక ఉన్న వాస్తవాలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు, బాధ్యులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. కుటుంబ సభ్యులు ఎదుర్కొన్న పరిస్థితులు, ఘటనకు దారితీసిన కారణాలు, నిందితుడి పాత్ర తదితర అంశాలపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని నాయకులు అన్నారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు తమ పార్టీ తరఫున అండగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆకుమర్తి బేబీ రాణి, జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి వెంకటేశ్వరరావు, జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ ఆకుమర్తి సోమరాజు, రాష్ట్ర ఓబీసీ మోర్చా నాయకులు కొప్పనాతి శ్రీరామచంద్రమూర్తి, జిల్లా కార్యవర్గ సభ్యులు కుడుపూడి చంద్రశేఖర్, మండల ప్రధాన కార్యదర్శి సరెళ్ళ దాసు, మండల ఉపాధ్యక్షులు కంచర్ల శివరామ్, సీనియర్ నాయకులు కంచర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## 38 బూత్ డోర్ టు డోర్ కార్యక్రమంలో పాల్గొన్న - జాలెం సుబ్బారావ



మామిడికుదురు 24 ఆగస్టు (మీ వార్తా విలేఖరి ఐ రవి). నగరం గ్రామం లో బూత్ 38 లో డోర్ టు డోర్ ప్రోగ్రామ్ నీ ముందుకు తీసుకు వెళ్తున్న పార్టీ సీనియర్ నాయకులు జాలెం సుబ్బారావు. ఈ కార్యక్రమంలో ప్రజలు సమస్యలు తెలుసుకుని వెంటనే అధికారులు దృష్టికి తీసుకు వెళ్తున్నారు, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమాలు అభివృద్ధిని గడపగడపకి వివరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో జాలెం వెంకటేశ్వర రావు గారు,జాలెం రాజేష్ గారు మరియు గుబ్బల మణికంఠ, యూనిట్ ఇంచార్జ్ కొల్లు సురేష్ సత్యనారాయణ, మరియు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## సొంత ఖర్చులతో చెత్తను-చెట్లను తొలగిస్తున్న - ఆటో శివ

మామిడికుదురు ఆగస్టు 24(మీ వార్త విలేఖరి).



పాశర్లపూడి లంక జమ్మి చెట్టు వద్ద నుండి సుమారు కిలోమీటర్ వరకు రోడ్డు ప్రక్కన ఉన్న చెత్తను- చెట్లను తన సొంత ఖర్చులతో జెసిబి సహాయంతో ఆ చెత్తను తొలగించారు. మా వార్త ప్రతినిధి అడగగా చెట్లు వల్ల వెళ్లే ప్రయాణికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, రాత్రి సమయంలో అవి వచ్చే ప్రయాణికులకు తగులుతున్నాయని ఏ ప్రమాదాలు జరగకుండా ఉండాలని తొలగిస్తున్నట్లు తెలిపాడు.తనకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు, ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ గారు తనకు ఆదర్శంగా తీసుకుని ఈ పనులు చేస్తున్నట్లు తెలిపాడు.